


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఇండియా ఫ్రూట్ బౌల్‌గా అనంత..!

6



5

## ...ప్రక్షాళన!

- అన్యమత ఉద్యోగులపై చర్యలు ప్రారంభం
- ఇతర శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయం
- స్వచ్ఛంద విరమణకు అనుమతించాలని ఆదేశాలు
- గత పాలకమండలి తీర్మానం మేరకు టీటీడీ ఉత్తర్వులు



4

## టీటీడీకి సీఎం ప్రశంస

సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన టీటీడీని సీఎం చంద్రబాబు అభినందించారు. పవిత్ర దినాల్లో తిరుమలకు మరింతగా పోటెత్తే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించి చక్కని దర్శన భాగ్యం అందించేందుకు టీటీడీ చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను అని పేర్కొన్నారు.



9

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి ఫరూక్, మాజీ స్పీకర్ ప్రతిభాభారతి


# కొలువులు ఖాయం!



ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్



రాజ్‌నాథ్‌సింగ్‌తో...



కుమారస్వామితో..

- 20 లక్షల ఉద్యోగాలు హామీ నిలబెట్టుకుంటా
- సమస్యలపైనే కేంద్రమంత్రులను కలిశా
- రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరాం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై వివరించా
- ఎన్‌సీసీ డైరెక్టరేట్, ఎడ్యుకేషన్ సదస్సుకు విజ్ఞప్తి చేశా
- ఆలయాల్లో అన్యమతస్తుల తొలగింపు సాధారణమే
- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

2

రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఢిల్లీలో బుధవారం పలువురు కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను కేంద్రమంత్రులకు వివరించా. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించా. ఏపీ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం అడిగాను. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. 20 లక్షల ఉద్యోగాలిస్తామనే హామీకి కట్టుబడే ఉన్నాం. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యూవబుల్ ఎనర్జీ విస్తరిస్తాం. దేవాలయాల్లో అన్య మతాచారాలు పాటించే వారిని తప్పించడం సాధారణ విషయమే. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ఇంకా పలువురిని కలుస్తానని పేర్కొన్నారు.

## ఏపీలో విద్యామంత్రుల కాంక్లేవ్

నిర్వహణకు అనుమతివ్వాలంటూ మంత్రి లోకేష్ విజ్ఞప్తి
మానవ వనరుల అభివృద్ధి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ

3

## ఏపీకి డిఫెన్స్ క్లస్టర్

కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌ను కోరిన మంత్రి లోకేష్
ఢిల్లీ పర్యటనలో భాగంగా మర్యాదపూర్వక భేటీ

3

## ఢిల్లీ పీఠం ఎవరిదంటే..?

వెలువడిన ఎగ్జిట్ పోల్స్



15

దేశ రాజధాని ఢిల్లీలో హోరాహోరీగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. రెండున్నర దశాబ్దాల తర్వాత భాజపా ఢిల్లీ పీఠంపై కూర్చోనుందంటూ ఫలితాలు తెలిపాయి. అయితే.. ఆమ్ ఆద్మీ పార్టీ ఎగ్జిట్ పోల్స్‌ను తిరస్కరించింది. గత నాలుగు ఎన్నికల్లోనూ ఢిల్లీలో ఆప్ అధికారానికి దూరంగా ఉంటుందని అనడమే తప్ప.. ఎన్నడూ కేజ్రీవాల్ పార్టీ అధికారం చేపడుతుందని చెప్పలేదు. కానీ, రెండుసార్లూ ఆప్ అధికారాన్ని చేపట్టింది" అని ఆప్ నేత సుశీల్ గుప్తా వ్యాఖ్యానించారు. మరోవైపు ఫలితాలపై భాజపా నేత, కాల్కాజీ అభ్యర్థి రమేశ్ బిధూరి సైతం స్పందించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భాజపా పాలిత ప్రాంతాల్లో సాధించిన అభివృద్ధిని ఢిల్లీవాసులూ కోరుకుంటున్నారని.. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి భాజపాకు సీట్లు సాధిస్తుందని వ్యాఖ్యానించారు.

## మందు దందాపై సిట్

- గత ప్రభుత్వ అక్రమాలపై వేగంగా దర్యాప్తు
- నిగ్గుదేల్చనున్న కూటమి ప్రభుత్వం



8

# అవినీతి అనకొండ!

- నాసిరకం మద్యం ఏరులై పారించిన జగన్
- అనధికారికంగా లక్ష కోట్లు బొక్కారు
- అధికారికంగా రూ.3 వేల కోట్ల దోపిడీ
- 35 లక్షలమంది ఆస్పత్రుల పాలయ్యారు
- 30 వేలమంది ప్రాణాలు కోల్పోయారు
- మిథున్‌రెడ్డి కనుసన్నల్లోనే అక్రమ రవాణా
- తాడేపల్లి బిగ్‌బాస్ ప్యాలెస్‌కే డబ్బంతా..
- ఎంతటి వారైనా దర్యాప్తు చేసి శిక్షించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

జగన్ ఐదేళ్ల పాలన అరాచకం, అవినీతిమయం, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతిమయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మద్యం యదేచ్ఛగా ఏరులై పారిందని, గతంలో తన డిస్టిలరీస్ ద్వారా సంపాదించిన ధనమంతా బిగ్‌బాస్ జగన్ వశం చేసేవారని దుయ్యబట్టారు.



7

# స్టీల్‌ప్లాంట్ పునరుజ్జీవంలో
# మీ సహకారం మరువలేనిది

- కేంద్రమంత్రి కుమారస్వామికి లోకేష్ కృతజ్ఞతలు
- అక్కడే.. దేవగౌడ ఆశీస్సులు తీసుకున్న విద్యా మంత్రి



కుమారస్వామికి లోకేష్ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ (చైతన్య రథం): కేంద్ర భారీపరిశ్రమల మంత్రి హెచ్‌డి కుమారస్వామిని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అక్కడేవున్న మాజీ ప్రధాని దేవగౌడను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ.12వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు కుమారస్వామికి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ప్రజల సెంటిమెంట్‌తోపాటు వేలాదిమంది కార్మికుల ఆందోళన, మనోభావాలను అర్థం చేసుకుని పెద్దమనసుతో సహకారం అందించారని కొనియాడారు. స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం, ఉత్పాదకత పెంపునకు చర్యలు చేపట్టడం, కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో మంత్రి చొరవ శ్లాఘనీయమన్నారు. అనకాపల్లి వద్ద ప్రైవేటురంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమవల్ల ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజాదే విజయం

**కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపుపై మంత్రి గొట్టిపాటి ధీమా**



అమరావతి (చైతన్యరథం): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయం తథ్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా అమరావతిలో ఏర్పాటుచేసిన కూటమి నాయకుల సమీక్ష సమావేశంలో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు సమావేశానికి హాజరయ్యారు. కూటమి ముఖ్య నేతలతో జరిగిన భేటీలో మంత్రి గొట్టిపాటి పాలుపంచుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై స్థానిక నాయకులతో చర్చించారు. నాయకులు ప్రణాళికాబద్ధంగా పని చేస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి తెలుగుదేశం జెండా ఎగరేయొచ్చన్నారు. ప్రజాప్రతినిధులు, అబ్జర్వర్లు, పార్టీ క్యాడర్ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గుంతల రోడ్లకు మరమ్మతు చేస్తున్నామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని క్షేత్రస్థాయి వరకూ తీసుకెళ్లే బాధ్యత మనందరి మీద ఉందన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.

# కొలువులు ఖాయం

- 20 లక్షల ఉద్యోగాలు.. హామీ నిలబెట్టుకుంటాం
- సమస్యలపైనే కేంద్రమంత్రులను కలిశా
- రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరాం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై వివరించా
- ఎన్‌సీసీ డైరెక్టరేట్, ఎడ్యుకేషన్ సదస్సుకు విజ్ఞప్తి చేశా
- ఆలయాల్లో అన్యమతస్తుల తొలగింపు సాధారణమే
- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



దిల్లీ: రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఢిల్లీలో బుధవారం పలువురు కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్రమంత్రులకు వివరించా.. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించాం. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. విశాఖ స్టీల్ ప్లాంటుకు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి కృతజ్ఞతలు చెబుతూ 20 లక్షల ఉద్యో గాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రో జన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తామని పేర్కొన్నారు. దేవాలయాల్లో ఇతర మతాచారాలు పాటించే వారిని తప్పించడం సాధారణమే తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ఇంకా పలువురిని కలుస్తాం. ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిసినట్లు తెలిపా రు. ఐదేళ్ల వైకాపా పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా దెబ్బతింది. వైకాపా పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు తగ్గారు. ఐదేళ్లలో 45 లక్షల నుంచి 32 లక్షలకు పిల్లలు తగ్గిపోయారు అని లోకేశ్ వివరించారు. పరిపాలనలో ఏఐ పరిజ్ఞానం గురించి వివరించినట్లు చెప్పారు. వైసీపీ పాలనలో కొన్ని వర్సిటీలను రాజకీయంగా వాడుకున్నా రు.. రాష్ట్రంలో ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ సదస్సును విశాఖలో ఏర్పాటు చేయాలని కోరాం. టెక్నాలజీ వినియోగించి అన్ని విభా గాల్లో ముందుకెళ్లాలని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వచ్చిన భయమేమీ లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదని కేంద్రమంత్రే చెప్పారు. నిర్వహణ సరిగా లేకే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నష్టాలు వచ్చాయి. కేప్టివ్ మైన్స్ లేకుండానే అనేక స్టీల్ ప్లాంట్లు నడుస్తున్నా యి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాలబాట పట్టించేందుకు కృషి చేస్తున్నామని వివరించా రు. ఢిల్లీలో బీజేపీకి సానుకూల ఫలితాలు వచ్చాయి. ఇక్కడ హాఫ్ ఇంజిన్ ప్రభుత్వం వద్దు.. డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలని ప్రజలు కోరుకున్నారు. ఎన్డీయే మరింత బలోపే తం అవుతుందన్నారు. జగన్ కుటుంబం లో ఎవరికీ భద్రత తగ్గించలేదని.. నిబంధనల ప్రకారమే భద్రత కల్పిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ 1.0నే ఇంకా మర్చిపోలేకపోతున్నారు.. ఇక 2.0 ఎక్కడ నుంచి వస్తుందని వ్యాఖ్యానించారు.



రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీశ్‌కుమార్ గుప్త బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సీఎస్‌ను కలిసినట్టు గుప్త వెల్లడించారు.

# జాతీయ క్రీడల్లో ఇద్దరికి పతకాలు

**శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందన**

విజయవాడ(చైతన్యరథం): ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయస్థాయి క్రీడ ల్లో కెనాయ్ స్లాలమ్, ఆర్చరీ కాంపౌండ్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఏపీ క్రీడాకారులను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం అభినందించారు. కెనాయ్ స్లాలమ్ కే1 మహిళా విభాగంలో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న నాగాయ లంకకు చెందిన నగిడి గాయత్రి, ఆర్చరీ కాంపౌండ్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన నాయు డుపేటకు చెందిన తిరుమూరి గణేష్ మణిరత్నానికి ఫోన్‌లో ప్రత్యేక అభినందనలు తెలి పారు. రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను దేశవ్యాప్తంగా ఇనుమడింపజేశారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. శాప్ నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ఏపీకి డిఫెన్స్ క్లస్టర్



- కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌ను కోరిన మంత్రి లోకేష్
- ఢిల్లీ పర్యటనలో భాగంగా మర్యాదపూర్వక భేటీ

న్యూఢిల్లీ (చైతన్య రథం): కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత వేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా లోకేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్దఎత్తున పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపీకి వచ్చేలా సహకరించాలన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నామని చెప్పారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్‌నాథ్‌కు వివరించారు. గత పాలకుల అనాలోచిత విధానాల కారణంగా రూ.10లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందంటూ.. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ... ఏపీ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, ఎంపీలు పాల్గొన్నారు.



# మేం రెడీ.. మీరు..!?



- గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరక్టర్ ఆశిష్‌తో లోకేష్ భేటీ
- విశాఖలో డేటా సిటీ ఏర్పాటుపై చర్చ

న్యూఢిల్లీ (చైతన్య రథం): గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్‌సింగ్, కంట్రీ డైరెక్టర్ (పబ్లిక్ సెక్టార్ అండ్ ఎడ్ టెక్) ఆశిష్, వారి బృందాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో కలిశారు. విశాఖపట్నంలో నెలకొల్పనున్న గూగుల్ క్లౌడ్ డేటా సిటీ అంశంపై చర్చించారు. ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన అనుమతులు, భూకేటాయింపులు, పాలసీని త్వరితగతిన ఇస్తామని, ఇందుకోసం ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు చురుగ్గా పనిచేస్తోందని మంత్రి లోకేష్.. గూగుల్ బృందానికి వివరించారు. డేటా సిటీ ఏర్పాటును కంపెనీ తరపున వేగవంతం చేయాలని, దీనివల్ల విశాఖ ఐటీ ముఖచిత్రం మారుతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐలో ప్రపంచస్థాయి అప్లికేషన్‌లను రూపొందించడానికి, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు గూగుల్ డాటా సిటీ 'గేమ్ ఛేంజర్' కానుందన్నారు. డిజిటల్ ట్రాన్సఫర్మేషన్‌కు ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్‌సింగ్ ఈ సందర్భంగా కొనియాడారు. డాటా సిటీ పనుల వేగవంతానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఏపీలో విద్యామంత్రుల కాంక్లేవ్ నిర్వహణకు అనుమతినివ్వాలంటూ మంత్రి లోకేష్ విజ్ఞప్తి

- కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్ భేటీ
- 'పీఎంశ్రీ'లో 1514 పాఠశాలల ఏర్పాటుకు అవకాశమివ్వండి
- పూర్వోదయ పథకం కింద రూ.5,684 కోట్లు మంజూరుకు వినతి



న్యూఢిల్లీ (చైతన్య రథం): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యామంత్రుల సమ్మేళనంను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా లోకేష్ కోరారు. విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతివ్వాలని, విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాంక్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని ప్రతిపాదించారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఏపీలో విద్యావ్యవస్థ కుంటుపడింది. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయి. కెజిబివిలు, నైపుణ్య విద్య, ఐసీటీ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఏపీకి నిధుల కేటాయింపులు పెంచాలని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు విజ్ఞప్తి చేశారు.

ఏపీలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటుచేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం. 2025-26 బడ్జెట్‌లో ఏపీకి అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠశాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు. వివిధ ప్రాంతాలనుంచి డిమాండ్ పెరుగుతోంది. పీఎం శ్రీ ఫేజ్-1, 2లతో కలిపి ఏపీలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకుగాను 855కు మాత్రమే మంజూరయ్యాయి. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ -3 పిఎం శ్రీలో మంజూరు చేయమని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.



ఏపీలో ఉన్నత విద్యాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్దఎత్తున సాయం అందించాలని, యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు, లైబ్రరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.330 కోట్లు మంజూరు చేయాలని కోరారు. కర్నూలు అబ్దుల్ కలాం ఉర్దూ యూనివర్సిటీ, ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీల్లో భవన నిర్మాణాలకు చెరో రూ.50కోట్లు, రాష్ట్రంలో 10 మహిళా కళాశాలల ఏర్పాటుకు రూ.150 కోట్లు, రెండు మోడల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రూ.30కోట్లు, రూ.250 కోట్లతో ఏఐ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు. 4 మేజర్ యూనివర్సిటీల్లో ఇంక్యుబేషన్ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు రూ.20కోట్ల చొప్పున 80కోట్లు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌కు రూ.50కోట్లు, ఎంపిక చేసిన యూనివర్సిటీల్లో ఇంటర్నేషనల్ స్టూడెంట్ హాస్టల్స్ నిర్మాణానికి రూ.80కోట్లు, యూనివర్సిటీ హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదలకు రూ.180కోట్లు మంజూరు చేయాలని కోరారు. రీసెర్చి, ఇన్నొవేషన్, అకడమిక్ ఎక్సలెన్స్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు పూర్వోదయ పథకం కింద మొత్తంగా రూ.5,684 కోట్లు మంజూరు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు.






## టీటీడీకి సీఎం ప్రశంస

అమరావతి (చైతన్య రథం): సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథ సప్తమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన టీటీడీని సీఎం చంద్రబాబు అభినందించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల చంద్రప్రభ వాహనాలపై ఊరేగే స్వామివారి కమనీయ రూపాన్ని దర్శించడానికి లక్షలాదిగా వచ్చిన భక్తులకు... ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటంలో టీటీడీ సఫలీకృతమైంది. పవిత్ర దినాల్లో తిరుమలకు మరింతగా పోటెత్తే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించి చక్కని దర్శన భాగ్యం అందించేందుకు టీటీడీ చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై
# సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్‌బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్‌బాబు మృతిపట్ల సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు.

సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్‌బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ప్రభుత్వపరంగా అమీన్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.

# లోకేష్ ఔదార్యం!

- క్యాన్సర్ బాధితునికి అండగా నిలిచిన విద్యా మంత్రి
- సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షల సాయం అందజేత



అమరావతి (చైతన్య రథం): క్యాన్సర్ వ్యాధితో పోరాటం చేస్తున్న వ్యక్తికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. గుంటూరు జిల్లా ధర్మకోటకు చెందిన గార్లపాటి బ్రహ్మయ్య క్యాన్సర్ బారినపడి కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యానికి రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో ఆదుకోవాలని బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. సీఎం సహాయ నిధినుంచి రూ.3 లక్షల ఎల్వోసీ మంజూరు చేసి అండగా నిలిచారు. సాయం కోరిన వెంటనే స్పందించి ప్రాణాలు నిలిపిన మంత్రి నారా లోకేష్‌కు బ్రహ్మయ్య, కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పం ప్రగతిపై సీఎంవో సమీక్షలు

అమరావతి (చైతన్య రథం): కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి 'ఆదర్శ నియోజకవర్గం'గా మార్చేలా అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గాన్ని రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దుతానని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు సీఎంవో సమీక్షలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఆ నియోజకవర్గంలో గ్రివెన్స్‌లోని ఫిర్యాదులతోపాటు భూవివాదాలు, భూసమస్యల సత్వర పరిష్కారం కోసం చర్యలపై అధికారులతో చర్చిస్తున్నారు. అంతేకాకుండా కుప్పాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలనే సీఎం ఆదేశాల మేరకు సీఎంవో కార్యాచరణ రూపొందించింది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రైతులకు లాభసాటి వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, సాగు, తాగునీటి ఎద్దడికి పరిష్కారం వంటి అనేకమైన సమస్యలపై అధికారులకు సీఎంవో దిశా నిర్దేశం చేస్తోంది. అంతే కాకుండా ప్రతి ఇంటికి సోలార్ ద్వారా విద్యుత్ వెలుగులు పంచాలని చేపట్టిన సూర్యఘర్ పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారు. కుప్పం బస్టాండ్‌ను మోడరన్ బస్టాండ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ

- ఆ దిశగా చొరవ చూపాలన్న ఎంపీ ఆర్ కృష్ణయ్య
- సహకరించాలని మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి



న్యూఢిల్లీ (చైతన్య రథం): ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్‌ను రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి లోకేష్‌కు అందజేశారు. బీసీలకు హక్కులు, అవకాశాల కోసం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపర్చినప్పటికీ వారి అభివృద్ధికి ఇంతవరకు నిర్మాణాత్మకమైన చర్యలు లేవు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం 1953లో కాకాకలేల్కర్ కమిషన్, 1978లో మండల్ కమిషన్‌ను నియమించారు. కమీషన్లు ఆయా కులాల విద్యా, వృత్తి, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేసి వారి అభివృద్ధికి సిఫార్సులను సమర్పించాయి. కానీ, ఆ సిఫార్సులు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. దేశంలో 70కోట్లకు పైగావున్న బీసీ జనాభా అభివృద్ధి చెందకపోతే భారత్ సూపర్ పవర్‌గా మారడం అసాధ్యం.

దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖలను కలిగి ఉన్నాయి. రాష్ట్రాలను పర్యవేక్షించడానికి, సమన్వయం చేయడానికి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం. ఇందుకోసం తెలుగుదేశం పక్షాన చొరవ చూపండి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా వత్తిడి తేవాలి. బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్‌లో రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అసెంబ్లీల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. బీసీలకు పార్లమెంట్, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా వత్తిడి తేవాలి. బీసీ, ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రాజ్యాంగాన్ని సవరించి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలుచేయాలి. ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగా సామాజిక భద్రతా చట్టాన్ని ఓబిసిలకు కూడా విస్తరించాలి. ప్రైవేటు రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను అమలుచేయాలి.



సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, నేషనలైజ్డ్ బ్యాంక్ చైర్మన్లు, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల చైర్మన్లు, కార్పొరేషన్లు, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, కేంద్రస్థాయిలోని ఇతర బోర్డుల అధిపతుల నియామకాల్లో జనాభా ప్రకారం బీసీలకు 50శాతం కోటా కల్పించాలి. కేంద్రస్థాయిలో బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లువంటి అనేక పథకాలను ప్రవేశపెట్టాల్సి ఉంది. విద్యారంగంలో బీసీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అందుకోసం బడ్జెట్ కేటాయింపులు జరగాలి. బీసీల సామాజిక, విద్య, ఆర్థికాభివృద్ధి, హాస్టళ్ల మంజూరు, వారి సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో రూ.లక్ష కోట్లు కేటాయించేలా గళం విప్పాలి. కేంద్ర ప్రభుత్వం ఐఐఎం, ఐఐటి వంటి ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌లలో కేంద్ర విద్యా సంస్థల్లో బిసిలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ప్రవేశం పొందడానికి ఫీజు నిర్మాణం బాగా ఎక్కువగా ఉంది. ఇది ఒబిసి విద్యార్థులకు అందుబాటులో ఉండదు. జాతీయ విద్యా సంస్థల్లో బీసీ విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను అమలు చేసేలా చొరవ చూపాలని మంత్రి లోకేష్‌కు ఎంపీ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## అన్యమత ఉద్యోగులపై చర్యలు ప్రారంభం



- ఇతర శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయం
- స్వచ్ఛంద విరమణకు అనుమతించాలని ఆదేశాలు
- గత పాలకమండలి తీర్మానం మేరకు టీటీడీ ఉత్తర్వులు

తిరుమల(చైతన్యరథం): టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు అదేశాలతో అన్యమత ఉద్యోగులపై చర్యలు ప్రారంభమయ్యాయి. టీటీడీ ఉద్యోగులుగా ఉంటూ హిం దూమతే తర సంప్రదాయాలు అనుసరిస్తున్న 18 మంది ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా ఎండోమెంట్ యాక్ట్ 1060, 1989 ప్రకారం హిందూమత సంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టీటీడీలో ఉద్యోగాలు పొందారు. అయితే తర్వాత నిబంధనలు ఉల్లంఘించి హిందూయేతర ఆచారాలను పాటిస్తూ భక్తుల మనోభావాలను, టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నట్లు గుర్తించారు. హిందూమతేతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే టీటీడీ ఉత్సవాల్లోనూ వారు పాల్గొంటున్నారు. గత ఏడాది నవంబర్ 18న జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో అన్యమత ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని లేదా వీఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని తీర్మానించారు. ఈ మేరకు టీటీడీ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాలు, విభాగాల్లో పనిచేస్తున్న హిందూయేతర సంప్రదాయాలను పాటిస్తున్నవారిని వెంటనే బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. సదరు ఉద్యోగులను టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు, ఇతర హిందూ కార్యక్రమాల విధుల్లో నియమించకూడదని పేర్కొంది.

# నిరుద్యోగులను దగా చేసిన జగన్‌రెడ్డి

- కూటమి ప్రభుత్వంలోనే వారికి న్యాయం
- ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తినను గెలిపించాలి
- 20 లక్షల ఉద్యోగాలు, భృతి అమలుచేస్తాం
- ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత మెగా డీఎస్సీ
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- కూటమి శ్రేణులకు, నాయకులకు దిశానిర్దేశం



నిడదవోలు(చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి పేరాబత్తుల రాజశేఖరంను అఖండ మెజారిటీతో గెలిపించాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. బుధవారం నిడదవోలు పరిధిలోని కానూరు వైనాట్ ఫంక్షన్ హాలులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో కూటమి శ్రేణులతో సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదైన యువత నూటికి నూరు శాతం కూటమి అభ్యర్థికి ఓటు వేసే విధంగా రానున్న 20 రోజుల్లో అవగాహన కల్పించాలని దిశా నిర్దేశం చేశా రు. ఎవరైనా గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు కాకపోయి ఉంటే నమోదు చేయించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కూటమి విజయదుందుభి మోగించాలని ఆకాంక్షించారు. గడిచిన ఏడు నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగించాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అభివృద్ధి అనేది డబుల్ ఇంజిన్ సర్కార్ అంటారు. కానీ ఏపీలో అభివృద్ధి అనేది ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేశామన్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అనంతరం మెగా డీఎస్సీ అమలు చేయబోతున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పనిచేస్తున్నారన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ భృతిని సైతం అమలు చేసి తీరుతామన్నా రు. గత ప్రభుత్వం డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను దగా చేసిందన్నారు. సాధారణ ఎన్నికల్లో అఖండ విజయం తర్వాత వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉపసభాపతి బూరుగడ్డ వేద వ్యాస్, రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి జవహ ర్, బీజేపీ రాజమండ్రి అధ్యక్షుడు టి.నాగేంద్ర,బూరుగుపల్లి రాఘవం, నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, బీజేపీ అధ్యక్షుడు బండి సత్యనారాయణ, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు దాసరి సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు వర్మ, కూటమి నాయకులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా జాతీయ రహదారి

- వాడరేవు-పిడుగురాళ్ల హైవే వేగవంతం
- ఆంధ్ర, తెలంగాణ మధ్య అనుసంధానం
- హైదరాబాద్‌కు కనెక్టివిటీతో రవాణా సులువు
- బాపట్ల జిల్లాలో కొనసాగుతున్న పనులు
- పర్యాటక, వాణిజ్య రంగాలకు అవకాశాలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో జాతీయ, రాష్ట్ర రహదారుల పనులు వేగవంతం అయ్యాయి. జాతీయ రహదారుల నిర్మాణాలతో పలు జిల్లాలో రూపురేఖలు మారనున్నాయి. ఇందులో భాగంగా కోస్తాలో కీలకమైన వాడరేవు– పిడుగురాళ్ల 167ఏ జాతీయ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బాపట్ల జిల్లా పర్చూరు మండల పరి ధిలో ఈ పనులు జరుగుతున్నాయి. పర్చూరును అనుసంధానం చేస్తూ కారంచేడు మీదు గా వాడరేవు వరకు రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఈ హైవే నిర్మాణంతో పాటు కల్వర్టులు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిల పనులు చేపట్టారు. దాంతో జాతీయ రహదారి నిర్మా ణాలకు సమీపంలో ఉన్న గ్రామాల రూపురేఖలు మారనున్నాయి. వాడరేవు – పిడుగు రాళ్ల జాతీయ రహదారి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానం చేస్తోంది. ఈ మేరకు రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. హైదరాబాద్ నుంచి వాడరేవు రవాణాకు ఉప యోగకరంగా ఉంటుంది. ఈ మేరకు మోటుపల్లి, పెద్దగంజాం ప్రాంతానికి ఏడు కిలో మీటర్ల దూరంలోనే రైల్వే ట్రాక్ కూడా ఉండటం కలిసొస్తుందని అంటున్నారు. ఈ హైవే నిర్మాణంతో తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ మధ్య రవాణా మరింత సులువు అవుతుంది. చీరాల ప్రాంతంలో వాడరేవు ఉండటంతో పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందే అవ కాశం ఉంటుంది. వాణిజ్య, వ్యాపారాలు పుంజుకునే అవకాశాలు ఉంటాయి. అలాగే ఈ హైవే హైదరాబాద్ (అద్దంకి– నార్కెట్‌పల్లి)కు కూడా కనెక్ట్ అవుతోంది. నేషనల్ హైవే 167–ఏ విస్తరణ ప్రాజెక్ట్ వాడరేవు–పిడుగురాళ్ల మధ్య నాలుగు లైన్లుగా చేపట్టా రు. 85 కిలోమీటర్లకు పైగా ఈ జాతీయ రహదారి నిర్మాణం కోసం రూ.1,064.24 కోట్ల వ్యయం అవుతోందని అంచనా వేశారు. నకరికల్లు దగ్గర అద్దంకి –నార్కెట్‌పల్లి రోడ్, చీరాల దగ్గర నేషనల్ హైవే 216, చిలకలూరిపేట దగ్గర నేషనల్ హైవే 16కి అనుసంధానం చేస్తున్నారు. వాడరేవు నుంచి ఈపురుపాలెం వరకు 18 కిలోమీటర్లు కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. పర్చూరు, తిమ్మరాజుపాలెం, చిలకలూరిపేట దగ్గర బైపాస్‌లు ఉంటాయి. ఈ హైవేతో చీరాల నుంచి సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహంతో పాటుగా బాపట్ల–ఓడరేవు మధ్య బీచ్ టూరిజం అభివృద్ధి చెందనుంది. కోస్తా జిల్లాలకు కనెక్టివిటీ, ట్రాఫిక్ రద్దీ నివారణకు బైపాస్‌లు, సర్వీస్ రోడ్లు, బ్రిడ్జిలు ఉన్నాయి. మరోవైపు వాడరేవు–పిడుగురాళ్ల హైవేలో కీలకమైన నరసరావుపేట బైపాస్ సర్వే మొదలైంది. భూసేకరణ కూడా నరసరావుపేట బైపాస్ మినహా మిగతా అన్నిచోట్లా పూర్తి కాగా అలైన్‌మెంట్ మార్చాలని కొందరు రైతులు కోరుతున్నారు. కానీ జాతీయ రహదారి అథారిటీ అధికారులు మాత్రం డీపీఆర్‌కు అనుగుణంగానే కేసానుపల్లి, జొన్నలగడ్డ, రావిపాడు మీదుగానే బైపాస్ నిర్మించేలా ముందుకెళుతున్నారు. ఈ మేరకు సర్వే పనుల్లో బిజీగా ఉన్నారు.



## రోగుల సంతృప్తే సేవలకు ప్రాతిపదిక

- సేవల విషయంలో ఏ మాత్రం రాజీ వద్దు
- అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి
- 30 పాయింట్ల కార్యాచరణ అమలు చేయాలి
- ఐవీఆర్ఎస్‌లో లోపాలను మెరుగుపర్చుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యసేవల విషయంలో రోగులు సంతృప్తే ప్రాతిపదికగా డాక్టర్లు పని చేయాలని వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాద వ్ సూచించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో(జీజీహెచ్‌లు) సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లతో ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్‌పై బుధవారం వెలగపూడి సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్ల అందుబాటు, పరిశుభ్రత, మందుల సరఫరా, సిబ్బంది ప్రవర్తన, అవినీతి తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఎక్కడెక్కడ లోపాలున్నాయో సవరించుకుని సేవలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో 30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళిక అమలు విషయంలో కొంతమేర ప్రగతి కనిపించినప్పటికీ మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో స్ట్రెచర్లు, వీల్ చైర్స్ లేక గర్భిణులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి చిన్న చిన్న సమస్యల పట్ల దృష్టి సారించాలని సూచించారు. ఉదయం రోగులను ఏ డాక్టరైతే చూస్తారో టెస్ట్‌ల రిపోర్టు లొచ్చాక సాయంత్రం అదే డాక్టర్ చూసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐవీఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సేవలు మెరుగుపర్చేందుకు సూపరింటెం డెంట్లు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యసేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, పేద రోగులు సంతృప్తి చెందేలా సేవలందించే విషయంలో ఏ మాత్రం తాత్సారం ఉండకూడదని స్పష్టం చేశా రు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఐవీ ఆర్ఎస్ సర్వే ఆధారంగా సేవలు ఎంతమేరకు మెరుగుపర్చగలమనేది దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవల విషయంలో సూపరింటెండెం ట్లే పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. ఇ–హెల్త్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్య తనివ్వాలని సూచించారు. రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఇహెచ్ ఆర్) అందుబాటులోకొస్తే సేవలు మరింత సులభతరమవుతాయని తెలిపారు. వైద్య విద్య సంచాలకులు (డీఎంఈ) నరసింహం వర్చువల్‌గా పాల్గొన్నారు.

# ఇండియా ఫ్రూట్ బౌల్‌గా అనంత

- బ్రాండ్ అనంతపురం సృష్టించేందుకు కృషి చేద్దాం
- ఉద్యాన సమ్మేళనంలో మంత్రి పయ్యావుల పిలుపు
- హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం: టీజీ భరత్
- లక్ష టన్నుల అరటి ఎగుమతి లక్ష్యం: ఎంపీ అంబిక
- అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం: ప్రభుత్వ విప్ కాల్వ
- సమ్మేళనానికి భారీగా హాజరైన హార్టీకల్చర్ రైతాంగం




అనంతపురం (చైతన్య రథం): “ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా”గా అనంతపురం జిల్లాను తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురంలోని బళ్లారి రోడ్‌లో వున్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్‌లో బుధవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అనంత ఉద్యాన సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పయ్యావుల కేశవ్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన 13 స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణి శ్రీ, తాడిపత్రి మున్సిపల్ చైర్‌పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం మరియు సహకార శాఖ బి రాజశేఖర్, ఏపీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ మరియు సెరికల్చర్ కె.శ్రీనివాసులు, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ శేఖర్‌బాబు, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కార్యక్రమం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు స్ఫూర్తి అని, కార్యక్రమాన్ని రైతులకు అంకితం చేస్తున్నామన్నారు. రైతాంగం జీవితంలో మార్పు తేవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నారు పోసే దగ్గరనుంచి పంట ఉత్పత్తులను అమ్ముకునే వరకు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అనంత జిల్లాను ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఉద్యాన పంటల సాగులో బ్రాండ్ అనంతను సృష్టించాలన్నారు. పంటల నాణ్యత మరింత పెరగాలని, మంచి విత్తనాలు ఎన్నుకోవాలన్నారు. 1995-96లో మొదటిసారి డ్రిప్ ప్రవేశపెట్టినపుడు అనేక విమర్శలు వచ్చాయని, అయినా ముందుకు వెళ్ళామని, గత నాలుగేళ్లుగా డ్రిప్ పంపిణీ ఆగిపోయిందని, మళ్లీ తాము ప్రవేశపెడుతున్నామని, ఉరవకొండలో సామూహిక ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 50,000 ఎకరాలకు నీళ్ళందించే కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు భారాన్ని తగ్గించి ఆదాయం పెంచి ముందుకు తీసుకోవడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆటోమేటిక్ వాల్వ్ సిస్టంలు, డ్రిప్, ఇతర పరికరాలు రైతులకు విస్తృతంగా అందిస్తామన్నారు. మెరుగైన టెక్నాలజీ ద్వారా రైతు శ్రమ తగ్గించి ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువపై జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నామని, ఒక్క సీజన్లోనే హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు చేపడతామంటూ, ఆ పనులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు.

## జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం

కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. సమ్మేళనం.. రైతులకు మరింత సహాయకారిగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. సమ్మేళనం ఏర్పాటుకు మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చనాయుడు చాలా కృషి చేశారన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న పథకాలు మరియు ప్రోత్సహకాల గురించి అధికారులు, సమ్మేళనంలో పాల్గొన్న వక్తల ద్వారా రైతులు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారికి అభినందనలు తెలిపారు. సమ్మేళనంలో చేసుకున్న ఎంఓయుల ద్వారా రైతులు ఇప్పటినుంచి సంవత్సర కాలంలో మెరుగైన ఫలితాలు చూడగలుగుతామన్నారు.

## లక్ష టన్నుల అరటి ఎగుమతికి ప్రయత్నం

కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా మారిన అనంతపురం జిల్లా రైతులు హార్టికల్చర్ పరిశ్రమని దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జిల్లానుంచి లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలైందన్నారు. అత్యల్ప వర్షపాతం నమోదైనా రత్నాల్లాంటి పంటలు పండించి రతనాల సీమను తయారు చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఉన్నారని, జిల్లాలో హార్టికల్చర్ ఎయిర్‌పోర్ట్‌ని ఏర్పాటు చేసి వివిధ నగరాలకు వీలైనంత తొందరగా పండ్లను ఎగుమతి చేసే అవకాశం కల్పించి.. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నామన్నారు.

## అంతర్జాతీయ మార్కెట్లతో అనంత అనుసంధానం

ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా దశాబ్దాల కాలంగా పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందిందన్నారు. జిల్లాలో పండే చీని, దానిమ్మ, ద్రాక్ష తదితర పంటలు జాతీయ మార్కెట్లో ఎంత ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల కాలంలో అరటి, బొప్పాయిలాంటి పంటలు పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయన్నారు. వాటికి సరైన మార్కెట్ సౌకర్యం కల్పిస్తే అధిక ధరలు లభిస్తాయన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్‌ను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించాలని, దాని ద్వారా రైతులకు అధిక ధరలు లభించే అవకాశం ఉందన్నారు.



## టమోటా రైతును ఆదుకోండి

గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ జిల్లాలో టమోటా ఎక్కువగా పండిస్తారని. వారికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో 30 వేల ఎకరాలలో ఐదు లక్షల టన్నుల టమోటాను రైతులు సాగు చేశారన్నారు. ధరల హెచ్చుతగ్గుల సమయంలో వారి పంటను కాపాడుకోవడానికి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో పండే మామిడికి మంచి పేరు ఉందని, మామిడికి సైతం ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చింతపండు కూడా ఎక్కువగా పండుతుందని, ఆ పంటను అధిక ధరలకు అందుకునేందుకు రైతులకు కోల్డ్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు.

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రైతులకు రాయితీపై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లను ఐదు ఎకరాల వరకు ఇస్తున్నారని, వాటిని ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచి అందించాలన్నారు. జిల్లాను గ్రోత్ ఇంజన్‌గా గుర్తించిన పంటలతోపాటు సీతాఫలం, దానిమ్మలనూ చేర్చాలని కోరారు. డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసేందుకు ఎకరాకు 630 రూపాయలు తీసుకుంటున్నారని, ఈ ధరను తగ్గించే ఏర్పాట్లు చేయాలన్నారు. సమ్మేళనం జిల్లా ఉద్యాన రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జిల్లాలో నిర్వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సమ్మేళనానికి విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్‌ను అభినందిస్తూ శాలువాకప్పి ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పెయిన్, ఆల్గా ఎనర్జీ వైస్ ప్రెసిడెంట్ దేబబ్రత సర్కార్, వెంకట్రామన్నగూడెం హార్టికల్చర్ యూనివర్సిటీ హెడ్ డా.రవీంద్ర, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# అవినీతి కొండ.. జగన్‌రెడ్డి

- నాసిరకం మద్యం ఏరులై పారించారు
- అనధికారికంగా లక్ష కోట్లు బొక్కారు
- అధికారికంగా రూ.3 వేల కోట్లు దోపిడీ
- 35 లక్షల మంది ఆసుపత్రుల పాలయ్యారు
- 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు
- మిథున్‌రెడ్డి కనుసన్నల్లో అక్రమ రవాణా
- కల్తీ మద్యంతో దోచుకుని నంగనాచి కబుర్లా
- తాడేపల్లి బిగ్‌బాస్ ప్యాలెస్‌కే డబ్బంతా తరలింపు
- ఎంతటి వారైనా దర్యాప్తు చేసి శిక్షించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

మంగళగిరి(చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలన అరాచకం, అవినీతిమయం, అశ్రిత పక్షపాతం, బంధుప్రీతిమయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమె త్తారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మద్యం యదేచ్ఛగా ఏరులై పారిందని, గతంలో తన డిస్టిలరీస్ ద్వారా సంపాదించిన ధనమంతా బిగ్‌బాస్ జగన్ వశం చేసేవారని పేర్కొన్నారు. అవినీతిలో మునిగి తేలుతూ తాము రూపాయి కూడా అవినీతికి పాల్పడలేదని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. ఒకే నెంబర్ ప్లేట్‌తో 10 ట్రక్కుల మద్యం సరఫరా చేయలేదా? అందుకు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సహకరించలేదా? రెండు వే బిల్లులు తీసుకుని అవినీతికి పాల్పడలేదా? అని ప్రశ్నించా రు. ఒకే నెంబర్లతో పది బండ్లు నడిపేవారు..నాలుగున్నర సంవత్సరాలు మద్యం రవాణా యథేచ్ఛగా సాగింది..ఏ ఆఫీసర్ కూడా చెక్ చేయలేదు. చెక్‌పోస్టు సిబ్బంది అంతా నిద్రపోయేవారని తెలిపారు.



## దోపిడీలో జగన్‌రెడ్డి పీజీ చదివాడు

మద్యంలో అధికారికంగా రూ.3 వేల కోట్లు కొట్టేసి బిగ్‌బాస్‌కు అందించారంటే.. అనధికారికంగా మొత్తం లక్ష కోట్ల అక్రమ మద్యం మాఫియా కుంభకోణం జరిగింది. వైసీపీ ప్రభుత్వం పేరుతో వైసీపీ నాయకులు మాఫియాని నడిపారు. అక్రమ రవాణా చేసేందుకు రెక్కీ నిర్వహించి ప్లీ ప్లాన్డ్‌గా చేసుకుంటూ వచ్చారు. రెండు థార్ జీపులు దీని కోసం కొత్తగా కొని వాడింది నిజం కాదా? 30 వేల మంది పైనే నాసిరకం మద్యం తాగి చనిపోవడం, మహిళల పుస్తెలు తెగడం నిజం కాదా? 35 లక్షల మంది నాసిరకం మద్యం సేవించి అనారోగ్యంతో ఆసుప్రతుల పాలైంది నిజం కాదా? అని ప్రశ్నించారు. జగన్ ఒక అవినీతి కొండ. ఆ కొండను తవ్వుతూ ఉంటే ఆయన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అవినీతి కొండ నుంచి పాములు వేలాదిగా బయటపడ్డట్లుగా జగన్ అవినీతి బయటపడుతోంది. ఆయన అవినీతిని చూసి ప్రజలు కూడా ఉలిక్కిప డుతున్నారు. రోజుకొక మోసం వెలుగులోకి వస్తుంది. జగన్ పాలన ఒక పరిపాల నేనా? ప్రజల సొమ్ముని యథేచ్ఛక్షగా మింగారు. పేదల సొమ్మును ఏ విధంగా కొట్టేయొచ్చనే దానిపై ఏదైనా యూనివర్సిటీ ఉంటే ఆ యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్‌గా జగన్‌రెడ్డిని పెడితే బాగుంటుంది. పేద ప్రజల సొమ్మును కొట్టేయడంలో పీజీ చేశాడు.

## మిథున్‌రెడ్డి నంగనాచి కబుర్లు

జగన్ పాలనలో లిక్కర్ తయారీ కేంద్రాలు (డిస్టిలరీస్) అన్నీ జగన్‌వే. రాష్ట్ర వ్యాప్తం గా మద్యం సరఫరా, అమ్మకం, ప్రభుత్వ షాపుల్లో విక్రయించడం అంతా సూపర్‌వైజ్ చేసేది చిత్తూరు జిల్లా పెద్దమనిషి కొడుకు. అంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొడుకు ఎంపీ మిథున్‌రెడ్డి. ఆయన నేపథ్యంలో రాష్ట్రం నాలుగు సంవత్సరాల రెండు నెలల పాటు మద్యం యథేచ్ఛగా కాలువల్లా పారింది. ఒక నదిలాగా ప్రవహించింది. అంతా కల్తీ మద్యం సరఫరా చేసి డబ్బులు దండుకుని నంగనాచి లాగా కబుర్లు చెబుతున్నారు. తామేమి చేయలేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. అవినీతి అంటే మాకు తెలియదు అన్నట్లు గా మాట్లాడుతున్నారు. పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్‌రెడ్డి ఆనాటి డిస్టిలరీస్ ద్వారా సంపాదించిన డబ్బంతా బిగ్‌బాస్‌కి ఇచ్చేవాడు. ఈ బిగ్‌బాస్ ఎవరనేది రాష్ట్రమంతటికి తెలుసు. మద్యం కుంభకోణం ద్వారా కోట్లాది రూపాయలు కొట్టేశారు. రూ.3,000 కోట్లు కొట్టేశారు. ఒక బిగ్‌బాస్‌కు ఇచ్చారు. ఆ బిగ్‌బాస్ ఎవరనేది ఏడో తరగతి చదివే పిల్లవాడు కూడా చెప్పగలడు. ఇలా బిగ్‌బాస్‌కు డబ్బులు ముట్టలేదని, ఇది నిజం కాదని చెప్పగలరా? జగన్ అవినీతిపరుడని ఎవరైనా అంటే వారికి నోటీసులు పంపే నైజం జగన్‌ది. అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన డబ్బు బిగ్‌బాస్‌కి ఇచ్చారని చెబుతున్న విషయం వాస్తవం కాదా? వీరి మద్యం వస్తోందంటే దారిలో ఉన్న చెక్‌పోస్టు లు పనిచేసేవి కాదట. అంతా ఆఫ్ చేసి నిద్రపోతారట. ఇవి ఎవరో కాదు ఒక ముద్దాయి స్వయంగా చెప్పిన విషయాలు. రెండు ట్రక్కులంటే పది ట్రక్కులు అని వారి కోడ్ భాష. రెండు అంటే వాటి పర్మిట్‌పై పది వస్తాయి. ఎవరు చెక్ చేయరు. నాలుగున్నరేళ్లు ఇలా సాగింది. మద్యం రవాణా ఏ ఆఫీసర్ కూడా చెక్ చేయలేదు. మద్యం సరఫరా చేసే వాహనాలను నాలుగున్నరేళ్ల పాటు ఎవరూ ఆపలేదు. జగన్‌పై హవాలా కేసులు కూడా ఉన్నాయి. జగన్ మద్యం స్వార్థానికి 30,720 మంది తెలుగు మహిళలు తమ పుస్తెలు తెంపేసుకున్నారు. ఇదంతా జగన్ అవినీతి దాహంతోనే జరిగింది. కూరగాయల దుకా ణాల్లో సైతం మద్యం అమ్మారు. ప్రభుత్వం వెంటనే జగన్ మద్యం మాఫియాపై దర్యాప్తు జరిపించి అక్రమ మద్యం రవాణా, అవినీతికి పాల్పడిన వారు ఎంతటి పెద్దవారైనా శిక్షించాలని కోరారు.

---

## ఈ-శ్రమ్ పోర్టల్లోకి
# అసంఘటిత కార్మికులు

- 1.5 కోట్లమందిని చేర్చాలన్న లక్ష్యం నెరవేర్చాలి
- పోర్టల్ ఇంటిగ్రేషన్లో మొదటి స్థానంలో ఏపీ..
- జిల్లాలు, శాఖలువారీగా లక్ష్యాలు పూర్తి చేయాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో అంసఘటిత రంగంలో పనిచేసే కార్మికులందరినీ ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఇ-శ్రమ్ పోర్టల్‌కు సంబంధించి రాష్ట్రస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం సీఎస్ ధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోటి 50 లక్షల మందిని ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలన్నది లక్ష్యం కాగా.. ఇప్పటికే 81 లక్షల 52 వేల మందిని రిజిష్టర్ చేశారని మిగతా వారిని కూడా వేగవంతంగా రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దేశంలో ఇ-శ్రమ్ పోర్టల్ ఇంటిగ్రేషన్ చేసిన రాష్ట్రాల్లో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిస్ట్రేషన్‌కు జిల్లాల వారీగా, శాఖలవారీగా లక్ష్యాలు నిర్ధేశించాలని, జిల్లా కలక్టర్ నేతృత్వంలోని జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీల సమావేశాలు నిర్వహించి త్వరితగతిని రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ కావడంవల్ల కలిగే ప్రయోజనాలపై అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని కార్మిక తదితర శాఖల అధికారులను సీఎస్ విజయానంద్ ఆదేశించారు.

దేశంలో అధిక శాతం భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నా రని వీరికి పిఎఫ్,ఇన్సూరెన్స్ వంటి సౌక ర్యాలు ఉండవని..వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు అలాంటి శ్రమజీవుల భవిష్యత్ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథ కమే ఇ-శ్రమ్ పోర్టల్ అని సిఎస్ విజ యానంద్ పేర్కొన్నారు. కేవలం ఇన్సూ రెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు, పనిముట్లు, కుట్టుమిషన్లు వంటి ఇతర ఆర్థిక సహా యాలు ఈ పథకం కింద అందుకోవ చ్చని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగే పథకంలో చేరేందుకు 16నుంచి 59 ఏళ్ల వయస్సు న్న వ్యక్తులు అర్హులేనని చెప్పారు.ఇ-శ్రమ్ పోర్టల్‌లో చేరిన కార్మి కులు ప్రధాన మంత్రి సురక్ష బీమాయోజన కింద రూ.2 లక్షల వరకు బీమా ప్రయోజనం పొందు తారని బీమా కోసం ప్రీమియం చెల్లించా ల్సిన అవసరంలేదని పేర్కొన్నారు. కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే 2 లక్షల బీమా లభిస్తుందని లేదా పూర్తిగా అంగవైకల్యం చెందితే పాక్షిక వైకల్యానికి రూ.లక్ష బీమా లభిస్తుందని సిఎస్ విజయానంద్ తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణిప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా ఇ-శ్రమ్ పోర్టల్ గురుంచి వివరిస్తూ అసంఘటిత రంగంలో పనిచేసే వలస కార్మికులు, భవన నిర్మాణ కార్మికు లు, చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు తదితరులంతా ఈ పోర్టల్ రిజిష్టర్ కావ చ్చన్నారు. ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, మొబైల్ నంబర్ ఆధార్ కార్డ్‌కి లింక్ చేసిన ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పత్రం అవసరమన్నారు. సమావేశంలో కార్మిక ఉపాధి కల్పన శాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు, కమీషనర్ శేషగిరి బాబు, మెప్మా ఎండి తేజ్ భరత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

## బనగానపల్లెలో
# ఆలయాలకు నిధులివ్వండి

- మంత్రి ఆనంకు బి.సి.జనార్ధన్‌రెడ్డి వినతి
- నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై చర్చ

అమరావతి(చైతన్యరథం): దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని బుధవారం రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆయనతోపాటు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కూడా ఉన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి, మరమ్మతులు, సౌకర్యాల పెంపు అంశాలపై ముఖ్యంగా చర్చించారు.

ప్రముఖ కొట్నాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సీజీఎఫ్ నిధులు కేటాయించాలని కోరారు. దేవాదాయశాఖ ద్వారా నియోజకవర్గంలో చేపట్టనున్న ఆయా అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం బనగా నపల్లె నియోజకవర్గంలో ప్రాచీన దేవాలయాలను మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు, ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రణాళికలు, వాటి పురోగతి గురించి మంత్రి ఆనం వారిని అడిగి తెలుసుకున్నారు.



# చరిత్రలో నిలిచిపోయేలా ఆలపాటి గెలుపు

విజయవాడ(చైతన్యరథం): కృష్ణా గుంటూరు

- అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలి
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు
- తూర్పు నియోజకవర్గంలో సమావేశం



జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను చరిత్రలో నిలిచేలా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు, శాప్ ఛైర్మన్ ఎ.రవినాయుడు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం సాయంత్రం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఫ్రైడ్ మాధవ్ హొటల్‌లో సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా శాప్ ఛైర్మన్ రవినాయుడు హాజరయ్యారు. ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ కరపత్రాలను విడు దల చేశారు. గద్దె క్రాంతికుమార్ బొకె ఇచ్చి రవినాయుడును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పోటీలో లేనప్ప టికీ ఈ ఎన్నికలను తేలికగా తీసుకోకూడదన్నారు. జాబితాలోని ప్రతి ఓటరును కలిసి ఆలపాటి గతంలో చేసిన పనులు, ఎమ్మెల్సీ అయ్యాక చేయబోయే పనులను వివరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా చూడాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో చర్చిం చుకునే స్థాయిలో భారీ మెజారిటీ సాధించాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు ఓటింగ్‌కు వచ్చేలా చూడాలని సూచించారు. తూర్పు నియోజకవర్గంలోని డిగ్రీ, ఇంజనీ రింగ్ కళాశాలల విద్యార్థులు, సచివాలయాలు, ఆర్టీసీ సంఘాల ప్రతినిధులు, వాకర్స్‌తో పాటు పలువురిని ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ కలిసి ప్రచారం చేయాలని సూచించా రు. 1వ నెంబరు ప్రాధాన్యత ఓటు ద్వారానే ఆలపాటి విజయం సాధించేలా సమష్టి కృషితో ముందుకు వెళ్లాలని కోరారు.

### ప్రతి ఓటరును కలిసి అవగాహన కల్పించాలి

ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాలోని 33 నియోజకవర్గాల్లోని ప్రతి ఓటరును అభ్యర్థి స్వయంగా కలిసి ఓట్లను అభ్యర్థిం చడం సాధ్యం కాదని, అందువల్ల కూటమిలోని ప్రతి ఒక్క నాయకుడు స్వయంగా ఓటర్లను కలిసి వివరించాలని కోరారు. పోలింగ్ జరిగే రోజు ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలని కోరారు. తూర్పు నియోజకవర్గంలోని 21 డివిజన్లలోని ఓటర్ల జాబితాను పరిశీలించి ఓటర్లను కలిసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి ఓటరును కనీసం పదిసార్లు కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వేసేలా చూడాల న్నారు. చరిత్రలో నిలిచిపోయేలా గెలుపు ఉండాలని అన్నారు.

### కూటమి నాయకులు కసిగా పనిచేయాలి

జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ తన సీటును త్యాగం చేశారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గెలుపునకు ఎంత కసిగా జనసేన సైన్యం పనిచే శారో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అంతే కసిగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ మాజీ మంత్రిగా, పార్టీ క్రమశిక్షణకు కట్టుబడిన వ్యక్తి అని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు రాష్ట్రంలో మంచి పేరు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలగపూడి శంకర్‌బాబు, గద్దె క్రాంతికుమార్, బొప్పన భవకుమార్, ఎస్.ఫిరోజ్, గన్నె వెంకట నారాయణ ప్రసాద్, తూమాటి ప్రేమనాథ్, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయిబాబు, దేవినేని అపర్ణ, చెన్నుపాటి కాంతిశ్రీ, కోలపల్లి గణేష్, పోతిరెడ్డి అనిత, పోతంశెట్టి నాగేశ్వరరావు, నందిపాటి దేవానంద్, గాబ్రియెల్, రత్నం రమేష్, వేముల దుర్గారావు, సబ్బినేని కృష్ణారావు, డివిజన్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## మందు దందాపై సిట్

- గత ప్రభుత్వ అక్రమాలపై వేగంగా దర్యాప్తు
- నిగ్గుదేల్చనున్న కూటమి ప్రభుత్వం

అమరావతి (చైతన్య రథం): ఏపీలో 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు జరిగిన మద్యం అక్రమాలపై సిట్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో సిట్‌ను నియమించింది. మద్యం అమ్మకాలకు సంబంధించి సిట్‌కు అవసరమైన పూర్తి సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి. దర్యాప్తు బృందం.. సీఐడీ చీఫ్ ద్వారా ప్రతి 15రోజులకోసారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సిట్‌లో సభ్యులుగా ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీ సుబ్బరాయుడు, అడిషినల్ ఎస్పీ కొల్లి శ్రీనివాస్, సీఐడీ ఏఎస్పీ శ్రీహరిబాబు, డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శివాజీని నియమించారు. సీఐడీ డీఐజీ ఆధ్వర్యంలోనే సిట్ పనిచేస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ బృందానికి పూర్తి అధికాకారాలు కల్పించారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు రాష్ట్రంలో మద్యం విక్రయాలకు సంబంధించి రూ.90వేల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయన్నది అభియోగం. నగదు లావాదేవీలతోపాటు హోలో గ్రామ్‌ల వ్యవహారంలో కూడా పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

# పోలవరం ఎత్తు తగ్గింపు అబద్ధం..

- ఇదిగో వాస్తవం.. వైసీపీ కొత్త డ్రామాకు తెర
- నాడు 41.15 మీటర్ల ప్రస్తావన చేసింది జగన్‌రెడ్డే
- 2023లో అప్పటి కేంద్రమంత్రే పార్లమెంట్‌లో చెప్పారు
- కేంద్ర మంత్రి ప్రకటనను తప్పుగా చేసి ప్రచారం
- ఐదేళ్ల పాటు ప్రాజెక్ట్‌ను నాశనం చేసిన జగన్‌రెడ్డి
- తప్పుడు ప్రకటనలతో ఇప్పుడు సుద్దపూస కబుర్లు

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌ను గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం సర్వ నాశనం చేసింది. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం 72 శాతం పోలవరం పనులు పూర్తి చేస్తే.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ఐదేళ్ల పాటు ప్రభుత్వంలో ఉండి కేవలం 3.8 శాతం పనులు మాత్రమే తూతూమంత్రంగా చేసింది. ఇప్పుడు పోలవరం ప్రాజెక్ట్‌పై ఏదో వల్లమాలిన ప్రేమ ఉన్నట్టు వైసీపీ నేతలు, ఎంపీలు గుండెలు బాదుకోవ డం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారు. పోల వరం ప్రాజెక్ట్‌పై కనీస అవగాహన లేకుండా ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించేస్తున్నారు..డీపీఆర్ ప్రకారమే కేంద్రం నిధులు ఇస్తామని ప్రకటన చేసింది.. 41.15 మీటర్ల వరకే ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు.. ఇక ఉత్తరాంధ్ర, రాయలసీమ ఎడారి అవుతుంది..అంటూ దుష్ప్రచారం చేస్తూ కూటమి ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపిస్తు న్నారు. పార్లమెంట్‌లోనూ అదే పనిగా ఈ ప్రస్తావన తెస్తూ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అసలు ఐదేళ్ల పాటు జగన్‌రెడ్డి పాలనలో పోలవరం ప్రాజెక్టే కాకుండా రాష్ట్రంలో 63కి పైగా ప్రాజెక్టుల పనులను గాలికొదిలేశారు. సుమారు 15 నెలల పాటు పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎటువంటి పనులు చేపట్టకపోగా...2014-19 మధ్య కాలంలో చంద్రబాబు ప్రభుత్వం నిర్మించిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడానికి కారణ మయ్యారు. పోలవరం నిర్మాణం రికార్డ్ టైంలో పూర్తి చేస్తామని అసెంబ్లీలో తొడలు కొట్టి సవాల్ విసిరిన నాటి వైసీపీ మంత్రు లే... తర్వాత నాకు సంబంధం లేదు.. ఆ ప్రాజెక్ట్ నాకు అర్థం కావడం లేదని చెప్పడం రాష్ట్ర ప్రజలం తా చూశారు. ఇలాంటి అవగాహన లేని వారికి నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు ఇచ్చిన జగన్‌రెడ్డికి ప్రాజెక్టులపై ఎంత బాధ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. గత ఐదేళ్ల పాటు కమీషన్ల కోసం కాంట్రాక్ట ర్లను మార్చడం, చెరువులు, రిజర్వాయర్ టెండర్లు నచ్చిన వారికి ఇచ్చి డబ్బులు దండు కోవడం తప్పితే... తట్ట మట్టినైనా ఒక ప్రాజెక్ట్ కోసం పోసిన దాఖలాలు ఎక్కడా లేవు.

### పోలవరానికి కేటాయింపులపై తప్పుడు ప్రచారం

పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 41.15 మీటర్ల వరకూ నీటిని నిల్వ చేసేందుకు అవస రమైన సహాయ, పునరావాస కార్యక్రమాల కోసం నిధులు కేటాయించింది. పోలవరం అసలు ఎత్తు 45.72 మీటర్ల వరకు పోలవరం ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇక్కడ ప్రాజెక్ట్ ను తగ్గించేశారన్న అంశమే ప్రస్తావనకు రాదు. ప్రాజెక్ట్‌కు సంబంధించి నీటి నిల్వను 41.15 మీటర్ల వరకూ చేయడానికి అవసరమైన నిధులను కేంద్రం చెల్లిస్తుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ మేరకు రూ.5,936 కోట్లు బడ్జెట్‌లో కేంద్రం కేటాయించింది. అంతే తప్పితే పోలవరం ప్రాజెక్ట్‌ను 41.15 మీటర్ల వరకే నిర్మించాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. అసలు ఆ ప్రస్తావనే ఎక్కడా లేదు. ఈ అంశం పై అవగాహన లేకుండా ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, మాజీ మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రకటనలు చేయడం వారి డొల్లతనానికి, దుష్ప్రచారానికి నిదర్శనం.

### ప్రాజెక్ట్ తొలిదశ ప్రస్తావన తెచ్చిందే జగన్‌రెడ్డి

2019- 2024 మధ్య కాలంలో సీఎంగా ఉన్న సమయంలో జగన్‌రెడ్డి పోలవరం తొలి దశ అనే మాటను తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఇదే విషయాన్ని పోలవరం ప్రాజెక్ట్ ప్రధాన డ్యాం ఎత్తును తొలిదశలో 41.15 మీటర్ల వరకే ప్రతిపాదించింది జగన్‌రెడ్డి అంటూ 2023లో కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారు. చంద్రబాబు హయంలో 72 శాతం పూర్తయింది.. మళ్లీ చంద్రబాబే అధికారంలోకి వచ్చి ఉంటే ప్రాజెక్ట్‌ను జూన్ 2021 లోగా పూర్తయిపోయేది. అధికా రంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అవినీతి సొమ్ము కోసం రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్ ను మార్చేసి వచ్చిన వరదలకు పోలవరం ప్రాజెక్టును నట్టేటముంచేశాడు. కనీసం ప్రాజెక్ట్‌పై అవగాహన లేని వైసీపీ నాయకులు తొలి దశ అంటూ పెద్ద డ్రామాకు తెరతీ శారు. ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు, గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 196.40 టీఎంసీల నుంచి 115 టీఎంసీలకు వైసీపీ హయాంలోనే కుదిం చారన్న ఇంగితం కూడా లేకుండా మాట్లాడుతున్నారు. ఇప్పుడు దానికే కేంద్రం నిధులు కేటాయించింది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో కేంద్రం సవరించిన అంచనాలకు ఆమోద ముద్ర వేసింది. మొదట కొంతమేర అయినా నీళ్లు నిలుపుకుంటే ఆ తర్వాత ఆర్అండ్ఆర్ ఇచ్చి మిగిలిన 45.72 మీటర్ల వరకు నీటిని నిలుపుకోవచ్చు.

### ప్రాజెక్ట్ ఎత్తు 45.72 మీటర్లే

సాంకేతిక పరంగా చూస్తే పోలవరం ఎత్తు తగ్గింపు అనే ప్రతిపాదన ఎక్కడా లేదు. గత ఐదేళ్ల పాటు పోలవరం పనులు నిలిచిపోయాయి. వ్యయభా రం సుమారు వేల కోట్లు దాటేసింది. నిర్వాసితులకు పునరావాసం కల్పించే అంశాన్ని వైసీపీ సర్కార్ పట్టించుకోలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చాలా ఖర్చు గా మారాయి. తొలు త పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తే ఆర్థిక వెసులు బాటును అంచనా వేసుకుని నీటినిల్వ చేసుకోవచ్చు. ఈ విషయం తెలియని వైసీపీ నేతలు కూటమి ప్రభు త్వంపై అనవరంగా తప్పుడు ప్రచారానికి తెరతీశారు.

### పరుగులు పెడుతున్న పనులు

పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడమే ప్రధాన అజెండాగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఢిల్లీ చుట్టూ అనేకసార్లు తిరిగి రావాల్సిన బకాయిలు, కావా ల్సిన అనుమతులను వెంట వెంటనే వచ్చేలా కేంద్ర మంత్రులను ఒప్పిస్తున్నారు. ఇప్పటికే పోల వరం ప్రాజెక్ట్‌ను సందర్శించి 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ప్రకటన చేశారు. పోలవరం పనుల కు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. వైసీపీ నిర్వాకం వల్ల దెబ్బతిన్న డయాఫ్రం వాల్ స్థానంలో డయాఫ్రం వాల్ 2.0 నిర్మాణ పనులు రూ.990 కోట్లతో ప్రారంభించారు. పోలవరం నిర్వాసితులకు జగన్ సర్కార్ ఇస్తానని మోసం చేసిన ఆర్థిక ప్యాకేజీ రూ.1000 కోట్లు విడుదల చేశారు. ఐదేళ్ల పాటు నిలిచిపోయిన పోలవరం ఎడమ కాలువ పనులకు రూ.1,200 కోట్లతో టెండర్లు పిలిచి 8 దశల్లో పను లు ఖరారు చేసి మొదలు పెట్టేలా చేశారు. పోలవరం నిర్వాసితుల పునరావాసానికిసంబంధించి రూ.6,434 కోట్లు అవసరం అవుతాయని లెక్కించారు. ప్రస్తుతం నిర్వాసితుల తరలింపు కోసం 51 కాలనీల్లో వేల ఇళ్ల నిర్మాణా లు మొదలయ్యాయి.

- ప్రవీణ్ బోయ,
అనలిస్ట్

చైతన్యరథం

# బాధితులకు న్యాయం చేస్తాం

- పార్టీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్ టీం





అమరావతి (చైతన్య రథం): ఉన్నత విద్యకై పిల్లలను విదేశాలకు పంపితే..వైసీపీ ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఇబ్బందుల్లో పడ్డామని, ప్రభుత్వం చొరవ తీసుకొని విదేశీ విద్య పథకాన్ని అమలుచేయాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో రాష్ట్ర మైనారిటీ మంత్రి ఫరూక్ అహ్మద్, టీడీపీ ఉపాధ్యక్షురాలు ప్రతిభా భారతి, మాజీ ఎమ్మెల్సీ వివివి చౌదరి, మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు హాజరయ్యారు. ప్రతినిధుల బృందానికి వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన బాధితులు అర్జీలు సమర్పించారు.

గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేసే కానిస్టేబుల్ తనవద్ద 20 లక్షలు సొమ్ము తీసుకొని పదేళ్లుగా తిప్పుకుంటున్నాడని, తన సొమ్ము ఇప్పించాలంటూ క్రోసూరు మండలం నాగవరానికి చెందిన సింగడి శైలజ గ్రీవెన్స్‌లో అర్జీ సమర్పించారు. పల్నాడు జిల్లా మిట్టమీదపల్లెలో అంబటి వెంకటరెడ్డి అర్జీని ఇస్తూ.. తన వికలాంగ కుమార్తె పద్మజకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ సాంబశివరావు అనేవ్యక్తి 15లక్షల తీసుకొని.. ఉద్యోగం ఇప్పించలేదని.. మోసం చేసిన వ్యక్తిని శిక్షించి డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరాడు. కడప జిల్లా బద్వేలు మండలం చెన్నంపల్లికి చెందిన తమ్మిశెట్టి సరస్వతికి చెందిన భూమిని వేరే వ్యక్తి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నాడని..ఆభూమిని తమ పేరిట తిరిగి ఆన్‌లైన్లో నమోదు చేయాలని అర్జీ సమర్పించారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కొసపాడు గ్రామ సర్పంచ్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అతనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అర్జీ సమర్పించారు. కొల్లు రమణయ్య అనే వ్యక్తి నకిలీ ధృవపత్రాలతో ఆన్‌లైన్‌లో భూమార్పిడికి పాల్పడ్డాడని, కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్న తనను చంపుతానని బెదిరిస్తున్నాడని, అతనిపై చర్య తీసుకుని తన భూమిని రక్షించాలని ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురానికి చెందిన కె.రవీందర్ అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో విన్నవించుకున్నాడు. పలు సమస్యలపై బాధిత వర్గాలు సమర్పించిన అర్జీలను స్వీకరించిన మంత్రి ఫరూక్ బృందం.. సమస్యలను సమీక్షించి తగురీతిన న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.



## భీమిలీ బీచ్‌లో అకమ నిర్మాణాల వ్యవహారం

### కమిటీ ఏర్పాటుకు హైకోర్టు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): విశాఖలోని భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాల వ్యవహారంలో జిల్లా కలెక్టర్, విశాఖ మున్సిపల్ కమిషనర్, సీఆర్ జెడ్ జోనల్ అధికారితో కమిటీ ఏర్పాటు చేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. భీమిలి బీచ్ వద్ద నిర్మాణాలను కమిటీ పరిశీలించి.. నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసిన న్యాయస్థానం.. తదుపరి విచారణ నాటికి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. భీమిలి బీచ్ వద్ద నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## వివేకా హత్య కేసు:

## దస్తగిరి ఫిర్యాదుతో నలుగురిపై కేసు

పులివెందుల (చైతన్య రథం): వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేశారు. 2023లో దస్తగిరిని ఇబ్బంది పెట్టిన నలుగురిపై పులివెందుల పోలీసులు ఈమేరకు చర్యలు చేపట్టారు. కేసు నమోదైన వారిలో వివేకా హత్య కేసు నిందితుడు శివశంకర్‌రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి, గతంలో జమ్మలమడుగు డీఎస్పీగా పనిచేసిన నాగరాజు, ఎర్రగుంట్ల సీఐగా పనిచేసిన ఈశ్వరయ్య, కడప జైలు సూపరింటెండెంట్‌గా పనిచేసిన



ప్రకాశ్ ఉన్నారు. 2023 అక్టోబర్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు కడప జైలులో దస్తగిరి రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈక్రమంలో వివేకా కేసులో వైకాపా నేతలకు మద్దతుగా మాట్లాడాలని డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య బెదిరించినట్టు దస్తగిరి ఫిర్యాదు చేశారు. మరోవైపు 2023 నవంబరులో కడప జైలుకు వచ్చి సీబీఐ ఎస్పీ రామ్ సింగుకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని డాక్టర్ చైతన్యరెడ్డి బెదిరించినట్టు దస్తగిరి ఫిర్యాదు చేశారు. రామ్ సింగుకు వ్యతిరేకంగా మాట్లాడితే రూ.20 కోట్లు ఇస్తానని చెప్పినట్టు అందులో పేర్కొన్నారు. వీరితోపాటు జైలులో సూపరింటెండెంట్ ప్రకాశ్ తనను ఇబ్బంది పెట్టారని దస్తగిరి ఫిర్యాదులో వివరించారు.

# గీత కార్మికులకు వైసీపీ క్షమాపణ చెప్పాలి

- లేకుంటే చెప్పులతో సన్మానం తప్పదు
- ఎన్ని అడ్డుపుల్లలు వేసినా అభివృద్ధి ఆగదు
- మద్యం షాపులు కేటాయించి తీరుతాం
- ఇది ప్రజాప్రభుత్వం.. బీసీల ప్రభుత్వం
- చంద్రబాబు వల్లే బీసీలకు న్యాయం
- టీడీపీ అధికార ప్రతినిది శ్యామ్‌చంద్ర శేషు

మంగళగిరి(చైతన్యరథం): జీవో 13 ద్వారా 10 శాతం గీత కులాలకు మద్యం షాపులు ఇచ్చి గీత కులాల్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు ఆలోచిస్తుం టే.. వైసీపీ నాయకులు, మద్దతుదారులు రిట్ పిటిషన్లు వేసి దాన్ని అడ్డుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమం త్రిగా ప్రమాణస్వీకారం చేశాక బీసీలను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తు న్నారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నారు. కల్లు గీత మీద ఆధారపడ్డ కులాలైన గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, శ్రీశైన, యాత కులాలకు ఆర్థికంగా వారికి పరిపుష్టినందిస్తూ వారి అభివృద్ధికి మంచి అవకాశాలు కల్పించారు. జీవో నెంబర్ 13 ద్వారా కల్లు గీత కులాల కు మద్యం షాపుల్లో 10 శాతం వాటా ఇచ్చి గీత కులాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. 330 షాపులు ఈ రాష్ట్రంలో గీత కులాలకు కేటాయిస్తే దాన్ని వైసీపీ నాయకులు ఓర్వలేకపోయారు. వాటి మీద కేసులు వేశారు. టెండర్లు కూడా వేయనీయలేదు. క్యాన్సిల్ చేసుకోండి లేకుంటే మీ డబ్బులన్నీ పోతాయని భయపెడు తున్నారు. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉండగా ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరి గిన బీసీల సమావేశంలో తాము కల్లు గీత పనిపైనే ఆధారపడి బతుకుతున్నామని, తమకు అనేక ఇబ్బందులున్నాయని తాటి చెట్లు ఉండడం లేదని, మాకు వ్యాపారంలో అవకాశాలు కల్పించాలని కోరారు. చంద్రబాబు మీకు తోడున్నానని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నప్పుడు కల్లుగీత కార్మికులు తమ గోడు వినిపించుకున్నారు. అధికారంలోకి రాగానే సహాయం చేస్తోందని ఆనాడు వారికి భరోసా కల్పించారు. చెప్పిన మాట ప్రకారం గీత కులాలకు మద్యం షాపుల్లో పది శాతం వాటా కేటాయించారని తెలిపారు.

### అంతా వైసీపీకి చెందిన వారే

గీత కార్మికులకు మద్యం షాపులు దక్కకుండా జగన్ వారి అనుచరులు, పార్టీ సానుభూతిపరులు గీత కులాలపై కక్ష గట్టి 20 పిటీషన్లు వేశారు. వాటిలో 12 వైసీపీకి చెందిన వారివేనని తెలిపారు. కోర్టులో పిటిషన్లు వేసిన వారిలో వైసీపీకి చెందిన కె.రఘు వీర్ ఉన్నారు. ఈయన వైసీపీ నాయకులకు న్యాయ సలహాదారుడు. ఈయన గతంలో గవర్నమెంట్ ప్లీడర్‌గా పనిచేశారు. మనోహర్‌రెడ్డి, వేదుల వెంకటరమణ, పి.మరమే శ్వరరావు, శ్రీమన్నారాయణ, రత్నాంగ ఫణిరెడ్డి, నాగుల ఐశ్వర్య, కడపకు చెందిన వీఆర్ రెడ్డి, సీ. ప్రకాశ్‌రెడ్డి, కిరణ్ తిరుమలశెట్టి, జి.ఎల్.నాగేశ్వరరావు వీరందరూ వైసీపీకి చెందినవారే. వీరు వైసీపీ పెద్ద నాయకులకు అత్యంత సన్నిహితులేని తెలిపారు. గుంటూరుకు చెందిన జీఎల్ నాగేశ్వరరావు విజయసాయి, అంబటి రాంబాబుకు దగ్గరి వారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు పెట్టిందిలేదు..చేసింది లేదు. కార్పొరేషన్‌లు పెట్టి ఒక్క పైసా ఈ కులాలకు ఇచ్చిన దాఖలాలు లేవు. చంద్రబాబు హయాంలో 2014లో రూ.250 కోట్లు ఖర్చు చేశారు. ప్రజలు ఓట్లు వేసి మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ నాయకులు సిద్ధమయ్యారని ధ్వజమెత్తారు.

### అభివృద్ధిని అడ్డుకోవద్దు...

చేతనైతే కులాల్లో పేదలకు సహాయం చేయండి. చంద్రబాబు చేస్తున్న మేలును అడ్డుకోవడానికి, అణగదొక్కడానికి ప్రయత్నించొద్దు.. వారిలో కసి, పగ రగల్చవద్దని హితవు పలికారు. బీసీలపై కక్ష ఉందని వైసీపీ పెట్టిన కేసులతో అర్థమవుతుందన్నారు. రేపల్లెలో 14 సంవత్సరాల బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను కాళ్లు చేతులు కట్టి అమానవీయంగా హిం సించారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ కనీస పలకరింపుపకు కూడా రాలేదు. అందుకే బీసీలు ఓటు వేయకుండా 11 సీట్లతో బుద్ధి చెప్పారు. ఇలాగే వ్యవహరిస్తే ఆ 11 సీట్లు కూడా రావని హితవుపలికారు. పులివెందులలో కూడా ఘోరీ కట్టడం ఖాయమని స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో 2014-19లో బీసీల అభ్యున్నతికి



చంద్రబాబు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం నయాపైసా కూడా ఖర్చు పెట్టలేదు. అమ్మఒడి, రైతు భరోసా, కాపు నేస్తం బీసీలకు ఇచ్చానని మోసపు మాటలు మాట్లాడు తున్నారు. కూటమి ప్రభుత్వం రూ.38 వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టి కులాలను అభివృద్ధి చేస్తోంది. వైసీపీ నాయకులు అవాకులు, చవాకులు పేలుస్తున్నారు. అప్పటి వైసీపీ నాయకులు ప్రతిపక్ష నేతల ఇళ్లకు పంపి దాడులు చేయించారు. బూతులు తిట్టించారు. జోగి రమేష్ లాంటి వారిని ఆ కులం వారే ఈసడించుకుంటున్నారు. రానున్న రోజుల్లో వైసీపీ నాయకులు ఏ బీసీ కాలనీకి వెళ్లినా...ఏ బీసీ బిడ్డను పలకరించినా చెప్పులతో స్వాగతం పలికే రోజులు అతి దగ్గరలో ఉన్నాయి. 11 సీట్లతో బుద్ధి చెప్పినా బీసీలను ఇంకా అణగదొక్కాలని చూస్తున్నారు. తప్పులను ఒప్పుకుని బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. లేకుంటే గౌడ జాతిబిడ్డ లందరూ తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. గౌడ కులాలకు చెందిన మద్యం దుకాణాలు ఊరికి వంద మీటర్ల దూరంలో పెట్టుకోవాలని చెప్పి 4 వేల దుకాణా లు కనుమరుగయ్యేలా చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు గౌడ జాతి వారు చెట్లు ఎక్కితే ఎక్కకుండా అధికారాన్ని ఉపయోగించి వారి జీవితాల్ని నాశనం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, బీసీల ప్రభుత్వం..ఎన్ని అడ్డుపుల్లలు వేసినా పది శాతం మద్యం దుకాణాల కేటాయింపు ఆగదు..బీసీల అభివృద్ధి ఆగదు..వైసీపీ సమాధి ఖాయమని స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి




అరకు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, రాబోయే రోజుల్లో జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని తణుకులో ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలన్నారు. ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖరాం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తనుకు ఇంటింటా తిరిగి రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ ఓటర్లను చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట తణుకు నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పీయూసీ చైర్మన్‌గా కూన రవికుమార్



ఆమదాలవలస (చైతన్యరథం): ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు అరుదైన గౌరవం లభించింది. రాజ్యాంగ బద్ధమైన పదవి 'పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ' చైర్మన్‌గా ఆయన నియమితులయ్యారు. రాష్ట్రంలో మూడు ఫైనాన్షియల్ కమిటీలకు చైర్మన్లను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియమించగా.. అందులో కూన రవికి చోటు దక్కింది. ఆయనకు పదవి లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీయూసీ కమిటీ అంటే.. ప్రభుత్వ రంగ సంస్థలపై పరిశీలన చేసేందుకు వీలుంటుంది. రాష్ట్రంలో 52 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. ఇందులో ఏపీఈపీడీసీఎల్, జెన్‌కో, మార్క్‌ఫెడ్, ఎస్‌పీడీసీఎల్, సీడ్ కార్పొరేషన్.. ఇలా ఆగ్రోస్ వంటివాటిపై పెట్టుబడులు, నియామకాలు.. ఆడిట్ అభ్యంతరాలు.. తీసుకున్న చర్యలు.. నిధులు వినియోగం.. దుర్వినియోగం వంటి వాటిపై పరిశీలన చేసి అసెంబ్లీకి నివేదిక ఇస్తారు. తదనంతరం ప్రభుత్వం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటుంది. ఈ విషయమై పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ.. తనకు పీయూసీ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాల వ్యవహారంపై కమిటీ ఏర్పాటుకు హైకోర్టు ఆదేశం




అమరావతి (చైతన్యరథం): విశాఖలోని భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాల వ్యవహారంలో జిల్లా కలెక్టర్, విశాఖ మున్సిపల్ కమిషనర్, సీఆర్ జెడ్ జోనల్ అధికారితో కమిటీ ఏర్పాటు చేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. భీమిలి బీచ్ వద్ద నిర్మాణాలను కమిటీ పరిశీలించి.. నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసిన న్యాయస్థానం.. తదుపరి విచారణ నాటికి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. భీమిలి బీచ్ వద్ద నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# కూటమి అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలి

ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్‌కు ఘన విజయం అందించాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. ప్రతి ఒక్క కూటమి కార్యకర్త, నేత వారి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏపీలో ఒక టీచర్, రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు కోమసీమ జిల్లా మలికిపురం మండలం లక్కవరంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.


# పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకై సమిష్టిగా కృషి చేద్దాం

● శ్రేణులకు పిలుపునిచ్చిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి, మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు సమిష్టి కృషితో పని చేద్దామని ఏపీ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. బుధవారం రంపచోడవరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అధ్యక్షతన ఎన్డీయే కూటమి పార్టీ శ్రేణులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అల్లూరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోనే ఈ రంపచోడవరం నియోజకవర్గం విస్తీర్ణంలో అతి పెద్దదని, అటువంటి ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లను నమోదు చేయడంలో కీలకపాత్ర పోషించిన కూటమి పార్టీల శ్రేణుల కృషికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో సుమారు 4,660 ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని, నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీషాదేవి ఆధ్వర్యంలో 11 మండలాల్లో ఉన్న ఎన్డీయే కూటమి పార్టీల నాయకుల సహకారంతో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, పట్టభద్రులు ఎన్నికల్లో నాలుగు ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో కూడా అందరూ సమిష్టిగా కృషిచేసి రాజశేఖరంను గెలిపించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి ప్రధాని మోదీ కూడా ఎంతో సహకారం అందిస్తున్నారని, రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పవన్‌కళ్యాణ్‌ల కృషి చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల పరిశీలకులు దాడి రత్నాకర్, నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు వంతల రాజేశ్వరి, చిన్నం బాబురమేష్, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, బీజేపీ నాయకులు బుల్లికొండలు దొర, భారతి, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్, ఎన్డీయే కూటమి పార్టీల 11 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ గురుకులాల్లో 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్




రాష్ట్రంలోని మొత్తం 28 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలోని 28 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గురుకుల సంస్థ వెల్లడించింది. ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి, విద్య, భోజనం అందిస్తారు. పైగా ఆంగ్లం బోధనా మాధ్యమంలో సీబీఎస్ఈ సిలబస్‌ను విద్యార్థులకు బోధిస్తారు. అర్హులైన గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన తదితర కేటగిరీలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 19, 2025వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 25న ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఏపీ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో 6వ తరగతి అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు తప్పనిసరిగా 2024-25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదివి ఉండాలి. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష మించకూడదు. విద్యార్థుల వయోపరిమితి మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల లోపు ఉండాలి. ఈ అర్హతలున్న బాలికలు, బాలురు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ఒక్కో ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో ఆరో తరతగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 28 ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో మొత్తం 1,680 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 840 సీట్లు బాలురకు, 840 సీట్లు బాలికలకు కేటాయిస్తారు. రాత పరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు ఇవే..**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: ఫిబ్రవరి 19, 2025.

అడ్మిట్ కార్డుల విడుదల తేదీ: ఫిబ్రవరి 22, 2025.

ప్రవేశ పరీక్ష తేదీ: ఫిబ్రవరి 25, 2025.

మొదటి మెరిట్ జాబితా వెల్లడి: మార్చి 15, 2025.

ఎంపికైన విద్యార్థుల జాబితా వెల్లడి: మార్చి 25, 2025.

**పరీక్ష విధానం ఇలా..**

ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీ విభాగం నుంచి 50 ప్రశ్నలు, అరిథ్‌మెటిక్ విభాగం నుంచి 25 ప్రశ్నలు, లాంగ్వేజ్ విభాగం నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష ఉంటుంది.

# బహిరంగ మలవిసర్జన చేస్తే రేషన్, సామాజిక పింఛన్లు కట్

బలిజిపేట పార్వతీపురం (చైతన్యరథం): ప్రజలెవరైనా బహిరంగ మలవిసర్జన చేస్తే వారికి ప్రభుత్వం నుంచి వస్తున్న కుటుంబ రేషన్ కార్డు, సామాజిక పింఛన్లు నిలుపుదల చేస్తూ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని జిల్లా కలెక్టరు శ్యామ్ ప్రసాద్ తెలిపారు. బలిజిపేట మండలంలోని మిర్తివలస గ్రామంలో ఉపాధి పనుల తీరును పరిశీలించేందుకు ఆయన కొద్ది దూరం కాలినడకన వెళ్లారు. ఈ సమయంలో రోడ్డుకిరువైపులా ఎక్కువగా మలవిసర్జన ఉండడాన్ని ఆయన చూసి అసహనం కనబర్చారు. బలిజిపేట మండలం పారిశుద్ధ్యంలో ముందంజలో ఉంటుందని భావించానని, ఇక్కడి ప్రజలు ఇంకా బహిరంగ మలవిసర్జనకు అలవాటు పడి ఉన్నారని, ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డేవిడ్రైల్, తహసీల్దారు రత్నకుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవో సింహాచలం, అధికారులు పాల్గొన్నారు.



## పేరాబత్తుల రాజశేఖరంని గెలిపించండి : కే.ఎస్ జవహర్



గోపాలపురం (చైతన్యరథం): గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి సమాయత్త సమావేశంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ పాల్గొన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని మంచి మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ఇన్‌ఛార్జ్ నిమ్మల రామానాయుడు, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని గెలిపించండి : సత్యప్రభ



కాకినాడ (చైతన్యరథం): ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరా బత్తుల రాజశేఖరం గెలుపు కోసం నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నిడదవోలులో ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో గౌరవ నీటిపారుదలశాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక, సాంస్కృతిక అండ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ల ఆధ్వర్యంలో "ఎన్నికల అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం గెలుపునకు కృషి చేస్తానని, ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన కోసం ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను అందర్నీ వ్యక్తిగతంగా కలిసి ఓటును అభ్యర్థించడం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 200 మందితో కార్యాచరణ రూపొందించామని, నియోజవర్గంలో ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్‌ని కలిసి రాజశేఖరంకు మద్దతు కోరుతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని విద్యావేత్తలైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు గమనిస్తున్నారని, ఎక్కడికి వెళ్లినా, ఎవరిని ఓటు అడిగినా, సానుకూలంగా స్పందిస్తూ మద్దతు తెలుపుతున్నారని సత్య ప్రభ అన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబునాయుడు, నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి, చేసిన కృషి యువత అంతా గమనించారని అన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అలాగే సామ్యూల్, నిరాడంబరుడు, క్రమశిక్షణ నాయకుడైన రాజశేఖరము గెలుపుకు ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి శ్రేణులు శ్రమిస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు ఎన్డీయే కూటమి శ్రేణులు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వెళు_న్నామని ఈ సందర్భంగా సత్యప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల ఎన్డీయే కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల జోలికి వస్తే ఖబడ్ధార్ జగన్‌రెడ్డి

### రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్

విజయవాడ (చైతన్యరథం): గీతకార్మిక కులస్తులకు మద్యం దుకాణాల కేటాయింపులో 10% రిజర్వేషన్ కల్పించడం ద్వారా తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని నిరూపణ అయ్యింది అన్నారు. బీసీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ బీసీ సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మద్యం దుకాణాల్లో కల్లుగీత కులాలకు 335 షాపులు కేటాయించడం పట్ల రాష్ట్రంలోని గౌడ, బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులు ఆర్ధికంగా ఎదగడాన్ని చూసి తట్టుకోలేక జగన్ రెడ్డి తమ పార్టీ లాయర్లతో పథకాలను రద్దు చేయమని న్యాయస్థానాల్లో కేసులు వేయించడం ద్వారా జగన్ రెడ్డి బీసీల ద్రోహి అని ముద్ర వేయించుకున్నాడు అన్నారు.గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో 34% బీసీలకు రిజర్వేషన్ ఉంటే దాన్ని 10 శాతం తీసేసి 24% నికి కుదించి బీసీలను రాజకీయపరంగా అన్యాయం చేశాడని, తద్వారా 16800 మంది బీసీలు రాజకీయ నాయకత్వాన్ని కోల్పోయారు అన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాల్లో మంత్రి నిమ్మల విస్తృత ప్రచారం

### • అసెంబ్లీ సెగ్మెంట్ల వారీ సభలు... నేతలు, కార్యకర్తలకు దిశా, నిర్దేశం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ, అధికారంలో ఉన్న కూటమి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్ది పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించడం చారిత్రక అవసరం అని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. అధికార కూటమి అభ్యర్దిని గెలిపిస్తే, పట్టభద్రుల సమస్యలపై పోరాడటానికి పరిష్కరించడానికి,మార్గం సులభమౌతుందన్నారు. రాజశేఖర్ గెలుపు ద్వారా వచ్చే స్దానిక సంస్దల ఎన్నికలకు ఇది శుభారంభం కావాలన్నారు. ఈఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రణాళికాబద్ధమైన కృషి, పక్కా వ్యూహాలతో విజయం సాధించాలన్నారు. ప్రతి 30మంది పట్టభద్రులకు ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జ్ చొప్పున నియమించుకుని వ్యక్తిగత స్దాయిలో బూత్ వరకు వారిని తీసుకెళ్ళి, వారితో ఓట్లు వేయించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పవన్ కళ్యాణ్,ప్రధాని మోధీ సమర్ద నాయకత్వంలో మనం విజయతీరాలకు చేరాలని కోరారు. ఐదేళ్ల జగన్ రాక్షస పాలనకు, అలాగే కూటమి 7నెలల జనరంజక పాలనకు మధ్య తేడాను చూపిస్తూ, ప్రజలకు వివరించాలని, కూటమి నేతలకు,కార్యకర్తలకు భోదించారు. ఈ సందర్భంగా నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు, రాజానగరం, రాజమండ్రి రూరల్, అర్బన్, నియోజకవర్గాల్లో విడివిడిగా జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. జగన్ రాక్షస పాలనలో ప్రజావేదికతో మొదలైన విధ్వంశం, అమరావతి, పోలవరం అనేక అభివృద్దికార్యక్రమాలు మంటగలిపేవరకూ కొనసాగాయన్నారు. రాష్ట్రంలోని అనేక పారిశ్రామిక సంస్దలు, రాష్ట్రం నుండి పరిశ్రమలు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు, ఇతర ప్రాంతాలకు, వెళ్ళిపోయాయన్నారు.ఇప్పుడు వారందరినీ తిరిగి తీసుకురావాలంటే, జగన్ మళ్ళీ రాడనే భరోసా ఇవ్వగలరా అని ప్రశ్నిస్తున్నారు అని ఆవేదన చెందారు.ఆభరోసా ప్రజలే ఇవ్వాలని మంత్రి హితువు పలికారు.అలాగే కక్ష్య సాధింపులు, అక్రమ అరెస్టులు, ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, ఇసుక దోపిడీ, వంటి అనేక అకృత్యాలతో రాష్ట్రం అట్టుడికిపోయిందన్నారు. శాంతిభద్రతలు క్షీణించాయన్నారు.14లక్షల కోట్ల అప్పుచేసి, ఇవ్వాళ, ఆంధ్రప్రదేశ్ కు అప్పుపుట్టని పరిస్దితి తీసుకొచ్చారని అన్నారు. ఆంధ్రరాష్ట్ర పౌరులపై తలా ఒక్కింటికి 2.40 లక్షల రూపాయల అప్పు ఉందని వివరించారు. ఇదే సందర్భంలో కూటమి అధికారంలోకి వచ్చిన ఈఏడు నెలల్లో పక్కదారిపట్టిన పరిపాలనను గాడిలో పెట్టామన్నారు. అభివృద్దికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ, పరిపాలన ప్రజారంజకంగా, నడుపుతున్నట్లు పేర్కొన్నారు. సామాజిక పెన్షన్‌ను జగన్ ప్రభుత్వం 2వేల రూపాయల నుండి 3వేల రూపాయలకు పెంచడానికి 5ఏళ్ళు పడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే 4వేలకు పెంచి పేదలకు, వృద్దులకు, వితంతువులకు అందించామన్నారు. అలాగే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పెంపు, జగన్ చెల్లించకుండా వదిలేసిన 1640 కోట్ల ధాన్యం బకాయిలు, విద్యార్దులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు మరో 800 కోట్లు, కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రాష్ట్రం అంతా అతుకుల బొంతగా, గుంతలమయంగా తయారైన రోడ్లను తక్కువ వ్యవధిలోనే వేయికోట్లు ఖర్చుపెట్టి మరమ్మత్తులు చేయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు.

## కూటమి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పెడన నియోజకవర్గంలో బుధవారం ఎన్డీయే కూటమి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘు రామరాజు, మండల టీడీపీ అధ్యక్షులు ప్రసాద్, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు, ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని, ఆలపాటి రాజేంద్రప్రసాద్ లాంటి సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ అయితే ఆ స్థానానికి తగిన న్యాయం చేయగలగుతారని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని, భారీ మెజార్టీతో ఆలపాటి రాజాను గెలిపించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్చి రైతుల్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "పెరిగిన సాగువ్యయం.. ధరల పతనంతో మిర్చి రైతులు నష్టాలబారిన పడి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గతం కంటే ఈ ఏడాది మిరప సాగు విస్తీర్ణం లక్ష ఎకరాలు తగ్గినప్పటికీ, ఉన్న పంటకు కూడా సరైన గిట్టుబాటు ధర లేనందున నష్టాలు చవిచూస్తున్నారు అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత సీజన్లో దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, పెట్టుబడి వ్యయం రెట్టింపై ఎకరాకు లక్షన్నర వరకు నష్టపోతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, ఏపీలో ప్రధాన వాణిజ్య పంట సాగుచేసే రైతుల్ని కేంద్రం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పొగాకు, స్పైసెస్ బోర్డు మాదిరే ప్రత్యేక మిర్చి బోర్డు ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ఉన్న మిరప రైతుల్ని ఆదుకునేదిశగా కేంద్రం అడుగులేయాలి. భారత్ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే మిర్చి, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా సాగయ్యేలా కేంద్రం వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. అలానే మిర్చిరైతులకు నూతన సాగు విధానాలపై అవగాహన కల్పించి, తక్కువ పెట్టుబడితో, నాణ్యతతో కూడిన ఎక్కువ దిగుబడి సాధించేలా నూతన సాగు విధానాల వైపు మళ్లించాలి. దానివల్ల ఎగుమతులు పెరిగి, రైతులకు మంచి ధర లభించడమేగాక, అంతర్జాతీయ విపణిలో భారత మిర్చి విక్రయాలు ఊపందుకుంటాయి. పంట సాగు చేసేటప్పుడు ధర బాగానే ఉంటున్నా, చేతికొచ్చే సమయానికి తగ్గిపోవడం రైతుల్ని కలవరపరుస్తోంది. మార్కెట్ హెచ్చుతగ్గులు.. వ్యాపారుల మాయాజాలంపై కూడా కేంద్రప్రభుత్వం దృష్టి పెట్టాలి. అవసరమైతే ప్రత్యేక చట్టాలతో రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కేలా చూడాలి. గతంలో చంద్రబాబు క్వింటాకు రూ.1500లు అందించి మిర్చి రైతుల్ని ఆదుకున్నారు. గతంలో మిర్చిధరలు తగ్గినప్పుడు రైతుల్ని ఆదుకోవడానికి ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు క్వింటాల్‌కు రూ.1500వరకు ప్రోత్సాహకం ప్రకటించారు. అదే విధంగా వ్యాపారులు కొనుగోళ్లలో స్వలాభానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరిపించారు. తూకాలు, కమీషన్ల పేరుతో రైతుల్ని దోచుకునే దళారులు ఎత్తుగడలకు చెక్ పెట్టారు. మిర్చి యార్డ్‌కు వచ్చే రైతులకు ఇబ్బంది లేకుండా భోజనం, విశ్రాంతి సదుపాయాలు కల్పించారు. గుంటూరు మిర్చియార్డ్‌లో జరిగే క్రయవిక్రయాలపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారిని నియమించి, రైతులకు ఇబ్బందులు లేకుండా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిర్చిరైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూటమిప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. మిర్చిధరల తగ్గుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో చర్చించి, రైతుల్ని వెంటనే ఆదుకోవాలని ఆదేశించడం జరిగింది.

మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి తెలియచేసిన ఎంపీ...

మనరాష్ట్రంలో మిర్చి సాగు తగ్గినా, తెలంగాణ.. మధ్యప్రదేశ్.. కర్ణాటక రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం పెరగడం.. అక్కడ దిగుబడి అధికంగా ఉండటంతో ఆంధ్రా మిర్చిపై ఆ ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో మిర్చి ధరల తగ్గుదల, రైతుల సమస్యలను నరసరావుపేట ఎంపీ లావు కృష్ణ దేవరాయలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో మిర్చిరైతుల కష్టాలు, ధరల క్షీణత, పంటలబీమా సమస్యను ఆయన కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు తెలియచేశారు. మిర్చి ధరల పతనంపై కేంద్రం వెంటనే స్పందించి సంబంధిత విభాగాలతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకొని, మిర్చి రైతుల్ని అన్ని విధాలా ఆదుకోవాలి." అని మాజీమంత్రి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## పట్టభద్రుల గళాన్ని మండలిలో బలంగా వినిపించే సత్తా ఆలపాటికే ఉంది : గళ్ళా మాధవి

**●అనుభవజ్ఞులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలి**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో పట్టభద్రుల గళాన్ని బలంగా వినిపించే సత్తా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ... ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి ఇస్తామని,30 వేలకు పైగా ఓట్లు మన నియోజకవర్గంలో నమోదు అయ్యారని, మెజారిటీ కూడా అదే స్థాయిలో ఉండబోతున్నదని దీని కోసం నియోజకవర్గంలో ఉన్న ఎన్డీయే కూటమి నేతలు సిద్ధం అవ్వాలని గళ్ళ మాధవి పిలుపునిచ్చారు. ఈ ఎమ్మెల్సి ఎన్నికలను మనం ప్రతిష్టాత్మకంగా తీస్కోని ఒక ప్రణాళికతో ముందుకు వెళ్దామని, ప్రతి ఓటర్‌ను వ్యక్తిగతంగా కలిసి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు ప్రతిఒక్కరు కృషి చేద్దామని, ఆయనను అద్భుత మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరు పనిచేసి పశ్చిమ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీని అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే ఎన్నికల పరిశీలకులు పొడపాటి తేజస్వి మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారనడానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడమే నిదర్శనమని, గతంలో కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా గళ్ళా మాధవిని ప్రకటించినప్పుడు ఏవిధంగా అయితే పనిచేసి 50 వేలకు పైగా మెజారిటి వచ్చేలాగా ప్రతి నాయకుడు, కార్యకర్త ఎలాగైతే పనిచేశారో, ఇదేవిధంగా గ్రాడ్యుయేట్స్ ఎన్నికల దృష్టిపెడితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని చెప్పారు. సహచరులతో ఓటేయించడంతో పాటు వారి సాయంతో ఇతరులను కూడా ఓటేసేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అత్యధిక పట్టభద్రులు ఓటర్లుగా చేరారు. దాదాపు 40% మహిళా ఓటర్లుగా ఉన్నారు. వీరందరూ ఖచితంగా మనకే మద్దతు ఇస్తారు. మీరు సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు, ఎమ్మెల్సి ఎన్నికల్లో కూడా ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలకు రక్షణ ఇచ్చే ఎన్డీయే కూటమికి అండగా నిలవాలని, ఈ ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. ఇది పార్టీ ప్రతిష్టతకు సంబందించిన విషయం కనుక ఎన్డీయే కూటమి నేతలు ఈ 22 రోజులలో ప్రతిఒక్క ఓటర్‌ను వ్యక్తిగతంగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు మాత్రమె వేయించాలని కోరారు. ఈ సమావేశంలో మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్ర, కనకాచారి, కనపర్తి శ్రీనివాస్,మానుకోండ శివప్రసాద్‌లు ప్రసంగిస్తూ... ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను ఐకమత్యంగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. గాదే వెంకటేశ్వరావు, బోనబోయిన శ్రీనివాసరావు, ఆళ్ళ హరి, అంబేద్కర్‌లు మాట్లాడుతూ... జనసేన, బీజేపీ తరపున అలపాటికి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి జనసేన, బీజేపీ నాయకుడు, కార్యకర్త క్షేత్ర స్థాయిలో పనిచేసి అత్యధిక మెజారిటీ వచ్చేలా పనిచేస్తామని హామీనిచ్చారు.

## ప్రభుత్వ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి



గుంటూరు (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని ఆకాంక్షిస్తూ తాడికొండ నియోజకవర్గ సన్నాహక సమావేశం బుధవారం గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కూటమి అభ్యర్థి గెలుపు కోసం పత్రి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల రుణం తీర్చలేనిది : చదలవాడ

నరసరావుపేట (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఆవిర్భావించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యాఖ్యానించారు. అన్నగారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక వైపు పార్టీ బలోపేతం కావడంతో పాటు మరొక వైపు రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా 7 నెలలలో సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేశారన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండ గౌరవం కల్పిస్తామని చదలవాడ స్పష్టం చేశారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టితో గెలిపించాలి



వేమూరు (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రతిపాధించిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. బుధవారం అమర్తలూరు గ్రామంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అమర్తలూరు మండల, కూటమి నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా మాజీమంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ నెలలో జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు కూటమి పార్టీల అభ్యర్థిగా నారా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని అభ్యర్థిగా ప్రకటించిన సంగతి అందరికి విధితమే, ఈ నెల 7వ తేదిన గుంటూరులో రాజా నామినేషన్ వేస్తారు. ఈ కార్యక్రమానికి మన వేమూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. రాజా గెలుపు కోసం డోర్ టూ డోర్ క్యాంపైన్ చేయాలి. ప్రతి ఓటరుని కలసి ప్రభుత్వ విజయాలను తెలియచేయండి. ఎలక్షన్ కోడ్ తరువాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు అని తెలియచేయాలి. ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకొని వచ్చిన కంపెనీలను, పథకాలను గురించి చైతన్య పరచాలి. ప్రతి రోజు మీకు కేటాయించిన 30-40 ఓటర్లను కలసి ఆలపాటి రాజాకి 1వ నెంబర్ ప్రాధాన్యత ఓటు గురించి వివరించి అవగాహనా కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల వేమూరు నియోజకవర్గం ఆబ్జెర్వర్ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తక్ అహ్మద్ మరియు అమర్తలూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరిగేషన్ పనుల్లో దోపిడీ చేద్దామంటే కూటమి ప్రభుత్వంలో కుదరదు

**● నందివాడ మండలంలోనీ దోసపాడు ఛానల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే రాము**



నందివాడ (చైతన్యరథం): కాంట్రాక్టర్లు అవినీతి వైసీపీ మత్తు నుండి బయటకు రావాలని... ఇరిగేషన్ పనుల్లో దోపిడీ చేద్దామనుకుంటే కూటమి ప్రభుత్వంలో కుదరదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నందివాడ మండలంలోని దోసపాడు ఛానల్ కాలువను ఎమ్మెల్యే రాము బుధవారం పరిశీలించారు. నెప్రోలి డ్రాప్ నుండి ఇలపర్రు రెగ్యులేటర్ కింద వరకు రైతులు మరియు అధికారులతో కలిసి ఆయన ద్విచక్ర వాహనంపై పర్యటించారు. కాలువలో తూడు, గుర్రపు డెక్క పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండడాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలువ నిర్వహణ పనులు అంతంతమాత్రంగా చేయడంతో దోసపాడు ఛానల్ శిధిలవస్థకు చేరుకోవడాన్ని ఎమ్మెల్యే రాము గుర్తించారు. నీటి ప్రవాహానికి అడ్డు తొలగింపు పనులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. కాలువలో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. గుడివాడ నియోజకవర్గంలోనీ ఇరిగేషన్ కాలువల్లో తూడు, గుర్రపు డెక్క తొలగింపు పనుల్లో అలసత్వంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని రైతులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజీ కాలువలో పనులను డబ్బులు తెచ్చే యంత్రాలుగా గత ప్రభుత్వం మార్చేసిందని మండిపడ్డారు. వైకాపా దోపిడీకి ఇరిగేషన్ కాలువలు దారుణ పరిస్థితిలో ఉన్నాయని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలలో పనులేం చేయక్కర్లేదనే ఆలోచనతో కాంట్రాక్ట్ దక్కించుకున్న వారు... సక్రమంగా పనులు చేయకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో దోపిడీ ఇక కుదరదని, కాంట్రాక్టర్లు డబ్బులు జేబుల్లో వేసుకోవడమే కాక నిబంధనల ప్రకారం కాలువల నిర్వహణ చేయాల్సిందేనని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వ పనితీరు మారుతున్న రోడ్లకి నిదర్శనం : ఛీఫ్‌విప్

**●వినుకొండ-దొండపాడు తారురోడ్డు పనులు పరిశీలించిన జీవీ ఆంజనేయులు**




వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా రూపుమారుతున్న రోడ్లే ప్రజలు, ప్రజాసమస్యల పట్ల కూటమి పాలన చిత్తశుద్ధి, పనితీరుకి మరో నిదర్శనమని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో గుంతలు కనిపించని రోడ్లే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. అందులో ఇప్పటికే 14వేల కి.మీ. పైగా పూర్తి చేశామని.. గుంతలు పూడ్చుతున్నప్పుడు ప్రజల్లో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. వినుకొండ మండలంలో జరుగుతున్న తారురోడ్డు పనుల్ని బుధవారం ఆయన పరిశీలించారు. వినుకొండ నుంచి కుమ్మరిపాలెం, తిమ్మాయపాలెం, శ్రీరామ్‌నగర్, పానకాలపాలెం, దొండపాడు మీదుగా రైతునగర్ వరకు రూ.6.15 కోట్ల నాబార్డు నిధులతో తారురోడ్డు పనులు సాగుతున్నా యి. ఆ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న జీవీ.. నాణ్యత విషయంలో రాజీపడొద్దని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా దెబ్బతిన్న 20వేల కి.మీ. రోడ్లను రూ.861 కోట్ల బాగు చేస్తున్నామన్నారు. వినుకొండ నుంచి దొండపాడు రోడ్డు 2018లోనే మం జూరు చేసి పనులు మొదలు పెట్టినా మధ్యలో వైకాపా పాలనలో అంగుళం కూడా ముందుకు కదల్లేదన్నారు. ప్రమాదాలు జరిగి ప్రజలు గాయపడి, ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత పనులు 25 రోజుల్లో పూర్తి అవుతుతాయని.. 10 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుంద న్నారు. గుండ్లకమ్మ వాగు మీద 2వంతెనలు త్వరలో పూర్తి చేస్తామని, ఎక్కడ అవసరమైనా కొత్త రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ 26వేల తీర్మానాలతో రూ. 4500కోట్లతో పనులు చేపట్టారని... అభివృద్ధి విప్లవం చూపిస్తున్నారని అన్నారు. రూ.2,287 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్న జీవీ ఇదే సమయంలో రాష్ట్రానికి 7 నెలల్లో రూ.6లక్షల కోట్ల పెట్టుబడులు రావడం శు భసూచకమన్నారు. వాటిద్వారా 4లక్షల ఉద్యోగాలు రాబోతున్నట్లు తెలిపారు. ఇదే పెట్టుబడులు, పరిశ్రమలు వైసీపీ హయాంలో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పైగా ఉన్నవి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి అని... అవన్నీ ప్రజలు ఆలోచించే 93శాతం కూటమి అభ్యర్థుల్ని గెలిపించారన్నారు. ఆ నమ్మకం నిలబెట్టుకునేలా స్వర్ణాంధ్ర లక్ష్యంతో పనిచేస్తున్నామని. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి అండగా ఉండాలని.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరపున పనిచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని కోరుతున్నామన్నారు.







# మాజీ ఎమ్మెల్యే ప్రసన్న గురించి మాట్లాడుకోవడమే వేస్ట్

- ఆయనకు తెలిసిందల్లా దోచుకోవడం దాచుకోవడమే..
- స్వంత పార్టీ నాయకులను అదుపులో పెట్టుకోలేక మా పై నిరాధార ఆరోపణలా..
- మాజీ మంత్రినని చెప్పుకునే ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరి ప్రభుత్వంలో మంత్రి అయ్యారో గుర్తు చేసుకోవాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం) : అస్థిత్వం చాటుకోవడానికే మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ప్రెస్ మీట్లు పెట్టి మీడియా ముందు కపట నాటకాలాడుతున్నాడని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఫైర్ అయ్యారు. కోవూరులో పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు ఆమె సమాధానం చెబుతూ స్వంత పార్టీ నాయకులను నియంత్రించుకోలేక టీడపీ నేతలను ఆడిపోసుకుంటున్న ప్రసన్న తీరు అతని అసమర్ధతకు అద్దం పడుతుందన్నారు. పనీ పాట లేని మాజీలు పబ్లిసిటీ కోసం ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మాజీ మంత్రినని చెప్పుకునే ప్రసన్న వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారా.. టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారో చెప్పాలని ప్రశ్నించారు. దోచుకోవడం దాచోవడమే టార్గెట్ గా పెట్టుకొని స్వలాభం తప్ప సామాన్యుల కోసం పని చేసిన చరిత్ర లేని మాజీల మాటలను మీడియా కూడా లైట్ తీసుకోవాలన్నారు.

### కోవూరులో విద్యాభివృద్ధికి కృషి చేస్తా

సీఎం చంద్రబాబు నాయుడు, డీసీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో టీడీపీ కూటమి అధికారంలోనికి వచ్చాక రాష్టంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ డిగ్రీ కళాశాలలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ వైకెఆర్ అండ్ ఆర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ హరిప్రసాద్ రచించి గాయకులు శ్యామలరావు ఆలపించిన పాటకు విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తన పట్ల చూపుతున్న అభిమానం చూస్తుంటే ప్రజా సమస్యలు పరిష్కార దిశగా మరింత ఉత్సాహంగా పని చేయాలనిపిస్తుందన్నారు. కళాశాలలో అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. విద్యా రంగానికి చేయూతనిచ్చే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో కళాశాల అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు పెంచే విద్యాబోధన చేయాలని అధ్యాపకులను కోరారు. గేయ రచయిత హరిప్రసాద్ పాట ద్వారా తన బాధ్యత గుర్తు చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసూన, ఎంపిడిఓ శ్రీహరిరెడ్డి, తహసీల్దారు నిర్మలానంద బాబా, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, ఎంపిపి తుమ్మల పార్వతి, జెడ్పిటిసి శ్రీలత, టిడిపి నాయకులు అత్తిపల్లి శివారెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, బాలరవి,జమీర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# యద్దనపూడి కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల పరామర్శ

బైరవరం, (చైతన్యరథం): ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత యద్దనపూడి రమణయ్య ఈ మధ్య కాలంలో హటాత్తుగా మరణించిన విషయమును స్థానిక నాయకులు తెలియపరచగా, ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు ఆ కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నేతలు కూటమి ప్రభుత్వ గెలుపులో ఎంతో కృష్షి చేశారని ఎప్పుడు ఏ అవసరం వచ్చిన అండగా ఉంటానని, రమణయ్య ఉధ్యమంలో మొదటితరం నాయకుడు అలాంటి నాయకున్ని కోల్పోవడం చాలా భాధాకరమని ఆకుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని వారి పిల్లల భవిష్యత్ కోసం ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లెక్కల వెంకటరెడ్డి , లెక్కలు మాలకొండారెడ్డి, చింతగుంపల కృష్ణచౌదరి, యద్దనపూడి నరసయ్య , సూరిపోగు మాధవ ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, బెజవాడ గురవయ్య మాదిగ, గొల్లపల్లి మోహన్ రావు మాదిగ, గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, టీడీపీ తెలుగు యువత జిల్లా కార్యదర్శి అంకి పెద్దయ్య, మల్లెల తిరుమలేష్ మాదిగ, బర్రె అర్జున్ మాదిగ,గంగపట్ల నాగరాజు మాదిగ, టీడీపీ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కూటమి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ప్రతి శనివారం ప్రజాదర్బార్

- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, (చైతన్యరథం): ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలనే సకల్పంతో సీఎం చంద్రబాబు సూచన మేరకు ఇక ప్రతి శనివారం నియోజకవర్గంలోనే ప్రజాదార్బర్ నిర్వహిస్తామని మార్కాపురం ఎమ్మెలే కందుల నారాయణరెడ్డి వెల్లడించారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోమీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరిగిన రథసప్తమి వేడుకలు మునుపెన్నడూ లేని విధంగా దిగ్విజయం చేశారని అన్నారు. ముఖ్యంగా వేడుకల్లో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారన్నారు. మున్సిపల్ సిబ్బంది కష్టించి పని చేసి లేకుండా రోడ్లను శుభ్రంగా ఉంచారన్నారు. రాత్రి 12 గంటల వరకు కష్టపడుతూనే ఉన్నారని వారి శ్రమను అభినందించారు. పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండి ఎవరికి ఏ ఇబ్బంది రాకుండా చేశారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మార్కాపురం పట్టణంలో ఏ వేడుకలు జరిగిన ఇదేవిధంగా దిగ్విజయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రతి శనివారం మార్కాపురం పట్టణంలో, వివిధ మండల కార్యాలయాలలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఈ ప్రజా దర్బార్లో అధికారులు నాయకులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ఏక్కడికిక్కడే పరిష్కరిస్తారని అన్నారు. త్వరలోనే మార్కాపురం పట్టణంలో ఎటువంటి నీటి సమస్య లేకుండా చేస్తామని దీనికి రెండు మూడు రోజుల్లో టెండర్లు కూడా ఆహ్వానిస్తున్నామని ప్రజలందరూ నిశ్చింతగా ఉండాలని అన్నారు. త్వరలోనే మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పడుతుందని గౌరవ మున్సిపల్ శాఖ మాత్యులు నిన్న తెలియజేశారని త్వరలోనే ప్రత్యేక జిల్లా కూడా సహకారం అవుతుందని అన్నారు. వచ్చే బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు రెండు వేల కోట్లు కేటాయించాలని అగ్ర నాయకులను, అధికారులను కోరతామని వచ్చే మూడేళ్లలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఆయకట్టుకు మీరు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు వంద రోజుల ప్రణాళిక

నెల్లూరు, (చైతన్యరథం): ఏపీఈఎంసీఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి బుధవారం



ఆధ్వర్యంలో జరిగిన 18వ బోర్డ్ మీటింగ్లో ఎన్విరాన్మెంట్ అనంతరాము, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ పి కిష్టయ్య. శరవణన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 100 రోజులు ప్రణాళికలో భాగంగా కొన్ని ముఖ్యమైన అంశాలను అజెండాగా తీసుకొని సంబంధిత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పంపారు.

# నిత్యం ప్రజల్లోనే, వారి కోసమే

నెల్లూరు రూరల్, చైతన్యరథం) : నెల్లూరు రూరల్ పరిధిలోని ఆమంచర్ల పంచాయతీ అప్పయ్యకండ్రిగ, సిద్దవరపాడు గ్రామలలో 25వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం జరిగింది. ఆమంచర్ల పంచాయతీ అప్పయ్యకండ్రిగ, సిద్దవరపాడు గ్రామలలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కి బ్రహ్మరథం ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుట తిలకం దిద్దారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.








# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

- మంత్రి సవిత సవాల్
- రూ.కోటీ 14 లక్షలతో నిర్మించిన మేరెడ్డిపల్లిలో రోడ్డు ప్రారంభించిన మంత్రి
- ఇచ్చిన హామీ మేరకు మేరెడ్డిపలి రోడ్డు నిర్మించా
- గోరంట్లలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- త్వరలో రూ.8 కోట్లతో బూదిలి వంతెన నిర్మాణం

పెనుకొండ, (చైతన్యరథం): త్వరలో రూ. 8 కోట్లతో బూదిల వంతెన నిర్మాణం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. రాష్ట్రంలో, నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని వైసీపీ నాయకులకు మంత్రి సవాల్ విసిరారు. గోరంట్ల మండలంలో మేరెడ్డిపల్లిలో 1.14 కోట్ల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ నేతృత్వంలో రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. గోరంట్ల మండలంలో రూ. 6 కోట్ల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచితగ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుచేశామన్నారు. నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. త్వరలో 8 కోట్లతో బూదిలి వంతెన నిర్మించబోతున్నట్లు మంత్రి సవితమ్మ తెలిపారు.

### అభివృద్ధిపై చర్చకు సిద్ధం

జగన్‌రెడ్డి అయిదేళ్ల పాలనలో, సీఎం చంద్రబాబునాయుడు ఏడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు తాను సిద్ధమని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగానైనా, నియోజక వర్గస్థాయిలోనైనా అభివృద్ధిపై చర్చకు తాను రెడీగా ఉన్నానన్నారు. రాజకీయ స్వలాభంతో వలస పక్షులు వస్తూ, పోతుంటాయని, ఈ విషయం తెలిసే నియోజక వర్గ ప్రజలు తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చారని తెలిపారు. జగన్ అసమర్థ పాలనను చూసే ప్రజలు వైసీపీకి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. గత అయిదేళ్లపాలనలో జగన్ రెడ్డి ఏనాడూ మీడియా ముందుకు రాని విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూడలేక జగన్ అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. జగన్ అసమర్ధతను చూసి వైసీపీకి చెందిన కీలక నేతలంతా ఆ పార్టీ నుంచి బయటకొస్తున్నారని ఓ ప్రశ్నకు మంత్రి సమాధానంగా తెలిపారు. కొందరు నేతలు వేరే పార్టీలోకి చేరితే, ఇంకొందరు రాజకీయ సన్యాసం తీసుకుంటున్నారని తెలిపారు.

### రోడ్డు నిర్మించా... మీ గ్రామానికి వచ్చా...

అంతకు ముందు మేరెడ్డిపల్లిలో రూ. కోటీ 14 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గత ఎన్నికల ప్రచారంలో మేరెడ్డిపల్లికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు వేయాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, బీటీ రోడ్డు నిర్మించి గ్రామానికి వచ్చానని మంత్రి తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలకు త్వరలోనే పరిష్కారాలు చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# జగన్ హయాంలో అభివృద్ధి శూన్యం

- అందుకే టీడీపీలో చేరాం
- 11 వైసీపీ కుటుంబాలు స్పష్టీకరణ
- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సవిత

గోరంట్ల (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సారథి ముఖ్యమంత్రి చంద్రబాబు, నియోజకవర్గంలో మంత్రి సవిత నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైసీపీని వీడిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మేరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 11 కుటుంబాల వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతోందని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారందరికీ మంత్రి సవిత కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ఆధ్వర్యంలో

# ‘మన కడప - స్వచ్ఛ కడప’

కడప (చైతన్యరథం): కడప నగరంలో ప్రతి డివిజన్ పరిశుభ్రంగా ఉండాలని, మురుగుకాలువల్లో చెత్త పేరుకుపోయి రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ఆదేశించారు. “మన కడప - స్వచ్ఛ కడప” కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ అధికారులను వెంటపెట్టుకొని పలు ప్రాంతాలను పరిశీలించారు. మురుగు కాలువలు, చెత్త నిర్వహణ, శానిటేషన్ పనులపై ఆయా డివిజన్లలోనే ఎంఎల్‌ఏ మాధవి సమీక్షలు నిర్వహించారు. ఈరోజు 19వ డివిజన్ ఎర్రముక్కపల్లె సర్కిల్ నుండి డివిజన్ పర్యటన చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్‌రెడ్డి, శానిటేషన్ విభాగం అధికారులు, డివిజన్ నాయకులు రంజిత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపీని వీడి రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సమక్షంలో టీడీపీలో చేరిన పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం యర్రగుంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట రామప్ప, మరో 5 కుటుంబాలు



# హస్తిన పీఠం ఎవరిదో?

## ◆బీజేపీ వైపు ఎగ్జిట్ పోల్స్.. ఆప్ వైపు మహిళలు!

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. రెండున్నర దశాబ్దాలకు పైగా అధికారానికి దూరంగా ఉన్న బీజేపీ ఆమ్ ఆద్మీకి గట్టి పోటీ ఇచ్చింది. మరోసారి అధికారాన్ని కాపాడుకునేందుకు ఆప్ కూడా తీవ్రంగా శ్రమించింది. కాంగ్రెస్ ప్రభావం మాత్రం పెద్దగా కనిపించలేదు. మొత్తంగా ఆప్-బీజేపీ మధ్య హోరాహోరీగా సాగిన పోరులో బీజేపీ వైపే ఢిల్లీ ప్రజలు మొగ్గు చూపినట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి.

ఢిల్లీ అసెంబ్లీలో 70 స్థానాలుండగా.. మెజార్టీ మార్కు 36. ఆప్ 32 నుంచి 37 స్థానాల్లో గెలుస్తుందని మ్యాట్రిజ్ సంస్థ అంచనా వేయగా.. బీజేపీకి 35-40 సీట్లు వస్తాయని తెలిపింది. వీప్రిసైడ్ అనే సంస్థ ఆప్‌నకు 46-52, బీజేపీకి 39-45 సీట్లు వస్తాయని పేర్కొంది. ఇలా కొన్ని సర్వేలు మినహా మిగతావన్నీ బీజేపీనే అధికారంలోకి వస్తుందని అంచనా వేశాయి.

### కాంగ్రెస్‌కు జీరో?

ఢిల్లీని 1998 నుంచి 2013 వరకు పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి కూడా భంగపాటు తప్పకపోవచ్చని తెలుస్తోంది. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్ పార్టీ.. ఈసారి కూడా ఖాతా తెరవకపోవచ్చని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. దాదాపు అన్ని సంస్థలు ఇదే విధమైన ఫలితాలను ఊహించాయి. ఆయా సర్వేల అంచనాలు ఇలా ఉన్నాయి.

### ప్రధాన సర్వే సంస్థలు ఏం చెప్పాయంటే..

ప్రధాన సర్వే సంస్థలైన పీపుల్స్ పల్స్, మ్యాట్రిజ్, జేవీసీ, పీ-మార్క్, పీపుల్స్ ఇన్‌సైట్, చాణక్య స్ట్రాటజీస్ సంస్థలు బీజేపీకే పట్టం కట్టాయి.

పీపుల్ పల్స్: బీజేపీకి 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్ - జీరో

మ్యాట్రిజ్ : బీజేపీకి 35-40, ఆప్ 32-37, కాంగ్రెస్ 0-1


జేవీసీ : బీజేపీ 39-45, ఆప్ 22-23, కాంగ్రెస్ 0-2

పీ-మార్క్: బీజేపీ 39-49, ఆప్ 21-31, కాంగ్రెస్ 0-1

పీపుల్స్ ఇన్‌సైట్: బీజేపీ 40-44, ఆప్ 25-29, కాంగ్రెస్ 0-1

ఛాణక్య స్ట్రాటజీస్ : బీజేపీ 39-44, ఆప్ 25-28, కాంగ్రెస్ 2-3

పోల్ డైరీ : బీజేపీ 42-50, ఆప్ 19-25, కాంగ్రెస్ 0-2




# చాట్ జీపీటీ, డీప్ సీక్ వినియోగించవద్దు


## ◆కేంద్ర ఆర్థికశాఖ ఆదేశాలు

న్యూఢిల్లీ: చాట్ జీపీటీ, డీప్ సీక్ లాంటి ఏఐ టూల్స్‌కు దూరంగా ఉండాలని తన ఉద్యోగులను కేంద్ర ఆర్థికశాఖ కోరినట్లు సమాచారం. ప్రభుత్వ సమాచార గోప్యతకు ముప్పు ఎదురుకావొచ్చని పేర్కొంటూ ఈ అల్టిమేటం ఇచ్చినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆర్థిక శాఖ అంతర్గతంగా విడుదల చేసిన ఈ అడ్వైజరీ నిజమేనని, ఈ వారమే విడుదల చేసినట్లు ఆర్థికశాఖ అధికారులు వెల్లడించారు. అయితే మిగతా మంత్రిత్వ శాఖలకు కూడా ఇలాంటి ఆదేశాలు అందాయో, లేదో తెలియాల్సి ఉంది. ఆస్ట్రేలియా, ఇటలీ వంటి దేశాలు కూడా డీప్ సీక్‌పై ఇలాంటి ఆంక్షలే విధించాయి. అవి కూడా ప్రభుత్వ డేటా భద్రతకు ముప్పు వాటిల్లొచ్చనే ఆందోళనతోనే ఈ పరిమితులు పెట్టాయి.

ఓపెన్ ఏఐకి చెందిన ఏఐ చాటా బాట్, చాట్ జీపీటీ, చైనాకు చెందిన డీప్ సీక్ రెండూ అన్ని ఐఫోన్లు, ఆండ్రాయిడ్ ఫోన్లకు అందుబాటులో ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో చాట్ జీపీటీ ఒకప్పటి సంచలనం. దీనిని రూపొందించిన ఓపెన్ ఏఐ సంస్థ అనతికాలంలోనే ప్రాచుర్యం పొందింది. అయితే దీనికి పోటీగా వచ్చిన డీప్ సీక్ ఆర్1.. ఏఐ చాట్‌బాట్స్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. అమెరికాలో యాప్ స్టోర్లో డౌన్లోడ్ చేసుకున్న యాప్స్‌లో ప్రథమస్థానంలో నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఆదరణ పొందుతోంది. మన దేశం నుంచీ సొంత ఏఐ మోడల్‌ను ఈ ఏడాదిలో ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ప్రకటించారు. చాట్ జీపీటీ, గూగుల్ జెమినై, మెటా ఏఐ, డీప్ సీక్ ఆర్1 వంటి సంస్థలకు దీటుగా ఈ మోడల్ ఉంటుందని స్పష్టం చేశారు.

# త్రివేణి సంగమంలో పీఎం మోదీ పుణ్యస్నానం

## ◆గంగా నదికి హారతి, పూజలు



ప్రయాగరాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళాలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ వేడుక జరుగుతోన్న ప్రయాగరాజ్‌కు చేరుకున్న ఆయన రుద్రాక్షలు చేతబూని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత గంగానదికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు.

తొలుత ప్రయాగరాజ్ విమానాశ్రయంలో దిగిన ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరించారు. దానికి ముందు అక్కడి బోటులో ప్రయాణించారు. స్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులకు బోటు నుంచే అభివాదం చేశారు. అప్పుడు ఆయన వెంట యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు.

144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా.. భారత్‌తోపాటు విదేశాల నుంచి భారీసంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 26 వరకు ఈ వేడుక జరగనుంది. ఇప్పటివరకు పలువురు రాజకీయ, సినీ, వ్యాపార రంగాలతో పాటు పలువురు ప్రముఖులు, సామాన్య పౌరులతో కలిపి 38 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు. బుధవారం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కూడా పుణ్యస్నానమాచరించారు. ఈ చరిత్రాత్మక సమయంలో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తోన్న తరుణంలో ప్రతిఒక్కరూ మార్గదర్శకాలను అనుసరించాలని ఆయన సూచించారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు.. ముగిసిన పోలింగ్



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 57.70 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం తెలిపింది. నార్త్-ఈస్ట్ ఢిల్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదుకాగా.. న్యూఢిల్లీలో అత్యల్పంగా 43.1శాతం పోలింగ్ రికార్డయింది.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, ఢిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఇదిలావుండగా ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్ (ఈస్ట్), ఉత్తరప్రదేశ్‌లోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

### కీలక అభ్యర్థులు..

ఆప్ సుప్రీం కేజ్రీవాల్ న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్నారు. ఆయనపై బీజేపీ ఎంపీ పర్వేష్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ పడుతున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై బీజేపీ ఢిల్లీ విభాగం చీఫ్ రమేష్ బిధూరి, కాంగ్రెస్ అభ్యర్థి అల్కా లంబా పోటీలో ఉన్నారు. మరో కీలక నియోకవర్గం జాంగ్‌పుర. ఆప్ వరుసగా రెండు సార్లు గెలిచిన ఈ నియోజకవర్గంలో ఆప్ అభ్యర్థిగా మనీష్ సిసోడియా, బీజేపీ నుంచి తర్వీందర్ సింగ్, కాంగ్రెస్ అభ్యర్థిగా ఫర్హద్ సూరి పోటీ పడుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ప్రధానంగా ఆప్, బీజేపీ మధ్యనే ఉంది. కాగా ఫిబ్రవరి 8న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# స్వదేశానికి అక్రమ వలసదారులు

## ◆అమృత్‌సర్ చేరుకున్న యూఎస్ విమానం



న్యూఢిల్లీ: అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యల ప్రభావం భారత్‌పై కూడా పడుతోంది. అక్రమ వలసలపై ట్రంప్ సర్కార్ కఠిన చర్యల్లో భాగంగా భారత్‌కు చెందిన 104 మందిని స్వదేశానికి పంపింది. భారతీయులతో టెక్సాస్ నుంచి బయలుదేరిన యూఎస్ మిలటరీ సీ-17 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం మధ్యాహ్నం పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. వీరంతా పంజాబ్, చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారుగా తెలుస్తోంది. డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులతో ప్రత్యేక విమానం భారత్‌కు రావడం ఇదే మొదటిసారి.

ఇదిలావుండగా విమానాశ్రయానికి చేరుకున్న వారిని నిర్బంధంలోకి తీసుకోవాలని ఎలాంటి ఆదేశాలు లేవని, డాక్యుమెంట్ల వెరిఫికేషన్ పూర్తిచేసి ఎయిర్‌పోర్ట్ నుంచి వారిని బయటకు పంపుతారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో భారతీయ వలసదారులతో మరిన్ని విమానాలు అమెరికా నుంచి రావచ్చని చెబుతున్నారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్దిష్ట వివరాలు చెప్పేందుకు అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి నిరాకరించారు. దేశ సరిహద్దులను పటిష్టం చేయడం, ఇమిగ్రేషన్ చట్టాలను కట్టుదిట్టం చేయడం, అక్రమ వలసదారులను వెనక్కి పంపించడంపై అమెరికా గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అక్రమ వలసదారులను గుర్తించి సైనిక విమానాల్లో వెనక్కి పంపుతోంది. ఇప్పటికే గటేమాలా, పెరు, హోండూరస్ తదితర దేశాలకు పలువురిని తరలించింది. భారత్ సైతం అక్రమ వసలకు తాము కూడా వ్యతిరేకమని చెబుతోంది. వీసా గడువు ముగిసినా సరైన డాక్యుమెంట్లు లేకుండా చట్టవిరుద్ధంగా భారతీయులు ఎక్కడున్నా వెనక్కి తీసుకువచ్చేందుకు వెసులుబాటు కల్పిస్తామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఇటీవల తెలిపారు. అయితే, అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉంటున్న భారతీయుల సంఖ్యపై ఇప్పుడే చెప్పడం సరికాదన్నారు.

### భారత్ ఏమంటోంది..

అమెరికా నుంచి దేశానికి చేరుకొనే వారిని తాము రిసీవ్ చేసుకొంటామని పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ పేర్కొన్నారు. వారి కోసం ఎయిర్‌పోర్టులో కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పంజాబ్ ఎన్నారై మంత్రి కుల్దీప్ సింగ్ థాలీవాల్ మాట్లాడుతూ 'వీరు అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఎంతోకొంత తోడ్పడినవారే. వీరిని తరలించే బదులు అక్కడే పర్మినెంట్ రెసిడెన్సీ ఇవ్వాలి. వీరికి గతంలో పర్మిట్లు ఉండేవి. అవి కాలంచెల్లగానే అక్రమ వలసదారులుగా మారారు" అని పేర్కొన్నారు. అమెరికాలో నివసించే పంజాబీల ప్రయోజనాలపై చర్చించేందుకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో భేటీ కావచ్చన్నారు. పంజాబ్ వాసులు అక్రమ మార్గాల్లో విదేశాలకు వెళ్లొద్దని ఆయన సూచించారు.

చైతన్యరథం

# నన్ను చంపాలని చూస్తే.. ఇరాన్ నాశనమే

### ◆అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
### ◆ఇరాన్ అణ్వాయుధ తయారీకి అమెరికా చెక్

వాషింగ్టన్: "నన్ను చంపాలని చూస్తే మీ నాశనాన్ని మీరు కోరుకున్నట్లే..! నన్ను హత్య చేస్తే ఇరాన్‌ను సమూలంగా నాశనం చేయాలని ఇప్పటికే నా అడ్వైజర్లకు ఆదేశాలిచ్చా" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.

అణ్వాయుధ తయారీకి ఆగమేఘాలపై సిద్ధమవుతున్న ఇరాన్‌కు ట్రంప్ చెక్ పెట్టారు. ఆ దేశంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చేలా మళ్లీ కఠిన విధానాల అమలుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. టెహ్రాన్ చమురు ఎగుమతులను పూర్తిగా సున్నాకు తీసుకొచ్చి.. ఆ దేశ అణ్వాయుధ తయారీ యత్నాలను అడ్డుకోవడమే లక్ష్యంగా వీటిని తీసుకొస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో భేటీకి ముందు.. ట్రంప్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన తొలి హయాంలో టెహ్రాన్‌పై



వాషింగ్టన్ అమలుచేసిన కఠిన విధానాన్ని పునరుద్ధరించే అధ్యక్ష మెమోరాండంపై ఆయన సంతకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఇరాన్‌తో డీల్‌కు నేను సానుకూలంగానే ఉన్నా. కానీ న్యూక్లియర్ ఒప్పందానికి మాత్రం కాదు. ఆ దేశ నాయకుడితోనూ చర్చలు జరిపేందుకు సుముఖమే. అయితే, అణ్వాయుధాన్ని అందుకోవడంలో టెహ్రాన్ చాలా దగ్గరగా ఉంది. దానిని అడ్డుకోవాలి. ఆ దేశం వద్ద అణ్వాయుధాలు ఉండొద్దు" అని వ్యాఖ్యానించారు.

ఇరాన్ చమురు ఎగుమతులపై కఠిన ఆంక్షలు అమలు చేసే విషయంలో గత బైడెన్ సర్కారు విఫలమైందని ట్రంప్ ఈ సందర్భంగా దుయ్యబట్టారు. బైడెన్ చర్యల వల్ల.. చమురు విక్రయించి ఆ సొమ్ముతో అణ్వాయుధ తయారీకి నిధులు సమకూర్చుకునేలా టెహ్రాన్‌కు అనుమతులు దక్కాయని మండిపడ్డారు. అయితే, తాజా మెమోలో ఇరాన్‌పై ఎలాంటి ఆంక్షలు ఉండబోతున్నాయన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు.

కాగా ట్రంప్ తొలిసారి అధికారంలో ఉన్న సమయంలో 2020లో ఇరాన్ మేజర్ జనరల్ ఖాసీం సులేమానీ మృతిచెందిన సంగతి తెలిసిందే. ట్రంప్ ఇచ్చిన ఆదేశాలతోనే అమెరికా దళాలు వైమానిక దాడులు జరిపాయి. అందులోనే సులేమానీ ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటనకు ప్రతీకారంగా టెహ్రాన్.. ట్రంప్‌పై దాడులకు కుట్రలు పన్నుతున్నట్లు ఇటీవల కథనాలు వచ్చాయి. అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం వెనక ఇరాన్ పాత్ర ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## హెచ్-1బీ, ఎల్-1 వీసాల ఆటో రెన్యూవల్ రద్దు?

### ◆రిపబ్లికన్ సెనేటర్ల తీర్మానం




వాషింగ్టన్: అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు మరో భారీ షాక్ ఎదురయ్యే ముప్పు పొంచి ఉంది. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను ఆటో రెన్యూవల్ చేసుకోవడానికి ఉన్న అవకాశాన్ని రద్దు చేయాలని ఇద్దరు రిపబ్లికన్ సెనెటర్లు తీర్మానం ప్రవేశపెట్టారు. వర్క్ వీసాలకు ఆటోరెన్యూవల్ అనేది ఇమ్మిగ్రేషన్ అమలుకు అత్యంత ప్రమాదకరమైందన్నారు.

హెచ్-1బీ, ఎల్-1 వీసాల గడువు పొడిగింపును పెంచుతూ బైడెన్ సర్కారు నిర్ణయం తీసుకొంది. గతంలో ఇది కేవలం 180 రోజులు ఉండగా.. గత సర్కారు 540 రోజులకు పెంచింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠిన వలసల నియంత్రణ, కఠిన వీసా రూల్స్‌కు ఇది అడ్డంకిగా మారుతుందని సెనెటర్లు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో బైడెన్ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఇద్దరు తీర్మానం కూడా ప్రవేశపెట్టారు.

గత ప్రభుత్వ నిబంధనను 13 జనవరి 2025న డిపార్ట్మెంట్ ఆఫ్ హెూమ్ ల్యాండ్ సెక్యూరిటీ ఫైనల్ చేసింది. ఇది వలసదారులు, శరణార్థులు, గ్రీన్‌కార్డుదారులు, హెచ్-1బీ, ఎల్-1 వీసాదారుల భార్యలపై ప్రభావం చూపింది. భారీ సంఖ్యలో వర్క్ వీసాలపై పనిచేస్తున్న భారతీయులు లబ్ధి పొందారు.

సెనెటర్లు జాన్ కెనడీ, రిక్ స్కాట్లు కాంగ్రెస్ రివ్యూ యాక్ట్ కింద జనవరి 31న బైడెన్ నిర్ణయం రద్దు తీర్మానం ప్రతిపాదించారు. నాడు కెన్నడీ మాట్లాడుతూ గత సర్కారు నిర్ణయం ప్రమాదకరమైందన్నారు. "బైడెన్ కార్యవర్గం వర్క్ పర్మిట్స్‌ను ఆటోమేటిక్‌గా 540 రోజులు పొడిగించేలా నిబంధన తీసుకొచ్చింది. ఇది ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలును దెబ్బతీస్తుంది. అమెరికా భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది" అని కెన్నడీ వ్యాఖ్యానించారు. బైడెన్ నిర్ణయాన్ని స్కాట్ ఖండించారు. అక్రమ వలసదారులు ఏళ్ల తరబడి అమెరికాలో ఉద్యోగాలు చేసేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలు రద్దు చేయకుండా అక్రమ వలసదారులను గుర్తించడం కష్టమని అభిప్రాయపడ్డారు.



## గాజాను స్వాధీనం చేసుకుంటాం

### ◆అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ స్పష్టీకరణ

వాషింగ్టన్: అగ్ర రాజ్యాధినేత డొనాల్ట్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా గాజా విషయంలో కీలక ప్రకటన చేశారు. తాము గాజాను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజామిన్ నెతన్యాహుతో కలిసి వాషింగ్టన్‌లో బుధవారం జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

తాము గాజా స్ట్రిప్‌ను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తామని ట్రంప్ చెప్పారు. ఈక్రమంలో అది మధ్యప్రాచ్యంలో గర్వించదగ్గ ప్రాంతంగా మారుతుందని అన్నారు. తాము గాజా ప్రాంతంలో ఉన్న ప్రమాదకరమైన ఆయుధాలు, పేలని బాంబులను నాశనం చేయడానికి బాధ్యత తీసుకుంటామని తెలిపారు. గాజాను పూర్తిగా పునర్ నిర్మించుకోవడం తమకు అవసరమన్నారు. గాజా ప్రాంతం పునర్ నిర్మాణం ద్వారా వేలకొద్ది ఉద్యోగాలు సృష్టించబడతాయని, ఇది మధ్యప్రాచ్య ప్రజలందరికీ గర్వ కారణం అవుతుందని ట్రంప్ అన్నారు. అయితే గాజా స్ట్రిప్‌పై అమెరికా ఏవిధమైన నియంత్రణను చేపడుతుంది? చట్టపరంగా ఎలాంటి నిర్ణయాలను తీసుకుంటుందనే విషయాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇక బైడెన్ విదేశీ వ్యూహాన్ని ట్రంప్ విమర్శించారు. మధ్యప్రాచ్యంలో నాలుగేళ్లుగా బైడెన్ ఏదీ చేయలేదని, తన అసమర్థతను మాత్రమే చాటుకున్నారని ఆరోపించారు. పాలస్తీనా ప్రజల శాశ్వత పునరావాసం అంశాన్ని ప్రస్తావిస్తూ.. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్ పాలస్తీనా సంఘర్షణకు ఒక పరిష్కారంగా రెండు దేశాల వ్యవస్థను సమీక్షించాలని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. ట్రంప్ చెప్పిన చర్య చరిత్రను మార్చగలదని తాను నమ్ముతున్నట్లు వెల్లడించారు. గాజా ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి, హమాస్‌ను నిర్మూలించడానికి అమెరికా మార్గదర్శకత్వం సమర్థవంతంగా ఉండగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ట్రంప్ ప్రకటన ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ ప్రకటనపై పాలస్తీనియన్లు, ఇజ్రాయెల్ సహా ఇతర అరబ్ దేశాలు ఎలా స్పందిస్తాయో మరి.

**వెంటాడుతున్న ట్రంప్ భయం..**

## విదేశీ రాజకీయ నిధులపై నిషేధం

### ◆గ్రీన్‌ల్యాండ్ సంచలన నిర్ణయం



గ్రీన్‌ల్యాండ్‌పై ట్రంప్ కన్ను పడటంతో ఆ దేశం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. తమ దేశంలోని రాజకీయ పార్టీలు విదేశాల నుంచి నిధులు స్వీకరించకుండా నిషేధం విధిస్తూ కీలక నిర్ణయం తీసుకొంది. ఈమేరకు బిల్లును అక్కడి చట్ట సభ ఆమోదించింది. తాజా నిర్ణయంతో స్థానిక రాజకీయ పార్టీల సమగ్రతను కాపాడుకొనే అవకాశం ఉందని అక్కడి ప్రభుత్వం చెబుతోంది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.

గ్రీన్ ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా ఆసక్తి చూపిస్తుండటమే ఈ బిల్లు తీసుకురావడానికి ప్రధాన కారణం. మార్చి 11వ తేదీన ఇక్కడ సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని ఆ దేశ ప్రధాని తాజాగా ఫేస్‌బుక్ పోస్టులో ప్రకటించారు. ఈసారి ఎన్నికల్లో స్వాతంత్ర్యం అంశం కూడా ప్రధాన అంశం అయ్యే అవకాశాలున్నాయి. ముఖ్యంగా ఆర్థికవ్యవస్థ, డెన్మార్క్ సంబంధాలు బలహీనం కావడం వంటి అంశాలున్నాయి. "మనం ఇప్పుడు తీవ్రమైన గడ్డుకాలం ఎదుర్కొంటున్నాం. గతంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదు. అంతర్గత విభేదాలకు ఇది సమయం కాదు" అని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని మ్యూట్ ఎగేడ్ వెల్లడించారు.

2016లో అధ్యక్షుడిగా ఉన్న వేళ కూడా ఈ ప్రతిపాదన తెర పైకి రాగా.. నాడు డెన్మార్క్ తిరస్కరించింది. ఇటీవల ఆ దేశానికి అమెరికా రాయబారిగా కెన్ హౌరీని నియమించిన వేళ.. ట్రంప్ తన మనసులో మాటను బయటపెట్టారు. "జాతీయ భద్రత, ప్రపంచంలో స్వేచ్ఛను కాపాడటానికి గ్రీన్ ల్యాండ్‌పై యాజమాన్యం ఉండటం చాలా కీలకమని అమెరికా భావిస్తోంది" అని నాడు ట్రూత్‌లో పోస్టు చేశారు. ఆ తర్వాత డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్‌తో జరిగిన ఫోన్‌కాల్‌లో ట్రంప్ గ్రీన్‌ల్యాండ్ స్వాధీనంపై స్వరం పెంచారు.

ఇదిలావుండగా ఖనిజాలు నిక్షిప్తమైన ప్రాంతంగా గ్రీన్ ల్యాండ్‌కు పేరుంది. ప్రపంచంలోని 13 శాతం చమురు.. 30 శాతం గుర్తించని గ్యాస్ నిల్వలున్నట్లు భావిస్తున్న ఆర్కిటిక్‌లో ఇది భాగం. అతి తక్కువ జనావాసం ఉన్న ఈ ప్రాంతంలో ట్రంప్ రియల్ ఎస్టేట్ వెంచర్లు చేపట్టాలని భావించినట్లు కూడా చెబుతుంటారు. 21 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉన్న ఈ ప్రాంతంలో కేవలం 56,500 మంది మాత్రమే జీవిస్తున్నారు. 75 శాతం భూభాగం ఎప్పుడూ మంచు కిందే ఉంటుంది.

## పతనం దిశగా ఇరాన్ కరెన్సీ!

### ◆ట్రంప్ చర్యలతో ఉక్కిరిబిక్కిరి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చర్యలతో అనేక దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఇరాన్‌ను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అణ్వాయుధ తయారీకి సిద్ధమవుతున్న టెహ్రాన్ లక్ష్యంగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు ఆ దేశ కరెన్సీని చరిత్రలో అత్యల్ప స్థాయికి పతనమయ్యేలా చేశాయి. తాజాగా ఒక అమెరికన్ డాలరుతో పోలిస్తే ఇరాన్ కరెన్సీ 8,50,000 రియాల్స్‌కు పతనమైంది.



అణ్వాయుధ తయారీకి సిద్ధమవుతోన్న ఇరాన్‌కు చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్న ట్రంప్.. ఆ దేశంపై గరిష్ట ఒత్తిడి పెంచేలా పావులు కదుపుతున్నారు. అణ్వస్త్ర కార్యక్రమాల కారణంగా అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా పతనావస్థలో ఉంది. 2015లో అగ్రరాజ్యంతో ఇరాన్ అణు ఒప్పందం చేసుకునే నాటికి ఒక డాలరు 32వేల రియాల్స్ ఉండేవి. కొంతకాలంగా భారీగా పతనమవుతూ వస్తోన్న రియాల్ విలువ.. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల నాటికి 7.03 లక్షలకు చేరుకుంది. తాజాగా అది మరింత పతనమై 8.5 లక్షల రియాల్స్‌కు పడిపోయింది.

## ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్..

# చితక్కొట్టిన అభిషేక్

### •ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2



ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ అదరగొట్టాడు. తాజాగా ప్రకటించిన ఐసీసీ ర్యాంకుల్లో దూసుకొచ్చాడు. ఏకంగా 38 స్థానాలను మెరుగుపర్చుకొని రెండో ర్యాంక్‌కు చేరాడు. ఇంగ్లండ్‌పై ఐదో టీ20లో సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అభిషేక్ 829 పాయింట్లతో ఉన్నాడు. ఇక అగ్రస్థానంలో సన్‌రైజర్స్ పార్టనర్, ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (855 పాయింట్లు) కొనసాగుతున్నాడు. వీరిద్దరి తర్వాత తిలక్ వర్మ (803), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) .

**వరుణ్ కూడా..**

ఇంగ్లండ్‌పై ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తికి ఐసీసీ ర్యాంకుల్లోనూ రివార్డు దక్కింది. మూడు స్థానాలను మెరుగుపర్చుకుని మూడో ర్యాంక్‌కు చేరాడు. విండీస్ బౌలర్ అకీల్ హుసేన్ (707) అగ్రస్థానంలో ఉండగా... అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్లపరంగా ఒకే స్థానంలో ఉన్నప్పటికీ.. దశాంశంలో తేడాతో రషీద్ రెండులో నిలిచాడు. రవి బిష్ణోయ్ (671) నాలుగు ర్యాంకులు ఎగబాకి ఆరో స్థానంలో ఉన్నాడు.

**బుమ్రాదే అగ్రస్థానం**

టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను ఐసీసీ నవీకరించింది. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. టాప్ -10లో బుమ్రా కాకుండా రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. జడ్డూ (745) తొమ్మిదో ర్యాంక్‌లో నిలిచాడు. ఇక బ్యాటర్ల విషయానికొస్తే.. ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ (895) అగ్రస్థానంలో ఉన్నాడు. టాప్-10లో కేవలం ఇద్దరు భారత బ్యాటర్లు మాత్రమే ఉన్నారు. యశస్వి జైస్వాల్ (847) నాలుగో ప్లేస్, రిషబ్ పంత్ (739) తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

## నేడే నాగపూర్‌లో తొలి వన్డే

### •ఇంగ్లాండ్ జట్టు ఖరారు

భారత్, ఇంగ్లాండ్ మధ్య వన్డే సమరానికి అంతా సిద్ధమైంది. ఫిబ్రవరి 6న నాగపూర్‌లో తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు ఇంగ్లాండ్ ఒక రోజు ముందే తుది జట్టును ప్రకటించింది. కొన్నాళ్లుగా టెస్టులపైనే ఫోకస్ పెట్టిన బ్యాటర్ జో రూట్ దాదాపు 15 నెలల తర్వాత వన్డే మ్యాచ్ ఆడనున్నాడు. రూట్ చివరి వన్డే భారత్‌లోనే (ఈడెన్ గార్డెన్స్‌లో) ఆడాడు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో నవంబర్ 11న పాకిస్థాన్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆడాడు. టీమ్ ఇండియాతో ఐదు టీ20ల సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనే గెలిచిన ఇంగ్లిష్ జట్టు మూడు వన్డే సిరీస్‌లో భారత్‌కు గట్టిపోటీ ఇవ్వాలనుకుంటోంది. ఈ క్రమంలోనే తొలి మ్యాచ్ కోసం బలమైన ఆటగాళ్లతో తుది జట్టును ఎంపిక చేసింది.

**తొలి వన్డేకు ఇంగ్లాండ్ తుది జట్టు**

బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్‌కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్టన్, జాకబ్ బెతెల్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సాకిబ్ మహమూద్.



# చాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా దూరం

### • క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ!

టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా విషయంలో అభిమానులు ఆందోళన పడుతున్నారు. త్వరలో మొదలయ్యే చాంపియన్స్ ట్రోఫీలో ఈ తోపు బౌలర్ ఆడతాడో? లేదో? అని టెన్షన్ పడుతున్నారు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో గాయపడిన బుమ్రా ఇంకా కోలుకోలేదు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడాల్సి ఉన్నా కోలుకోకపోవడంతో బీసీసీఐ అతడిని తప్పించింది. దీంతో అసలు బుమ్రా పరిస్థితి ఏంటి? అతడు కోలుకుంటాడా? లేదా? చాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతాడో లేదోనని అంతా ఆందోళన చెందుతున్నారు. అయితే సరిగ్గా గమనిస్తే దీనిపై బీసీసీఐ ఓ క్లారిటీ ఇచ్చినట్లే కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

**వరుణ్ వచ్చింది అందుకేనా?**

ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో బుమ్రా ఫిట్‌నెస్ సాధించకపోవడంతో బీసీసీఐ అతడి స్థానంలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని రీప్లేస్ చేసింది. టీ20 సిరీస్‌లో రాణించడంతో వరుణ్‌ను తీసుకొచ్చారని చాలా మంది అనుకుంటున్నారు. కానీ వరుణ్‌ను ఈ సిరీస్ కోసమే కాదు.. చాంపియన్స్ ట్రోఫీ కోసం రీప్లేస్ చేశారని తెలుస్తోంది. బుమ్రా ఇప్పుడు ఆడలేదంటే చాంపియన్స్ ట్రోఫీ బరిలోనూ ఆడడని వినిపిస్తోంది. అతడు గాయం నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించి బౌలింగ్ సాధన మొదలుపెట్టాలి. చాంపియన్స్ ట్రోఫీ ఇదే నెలలో జరగనుంది. ఇంత తక్కువ టైమ్‌లో అతడు కమ్‌బ్యాక్ ఇవ్వడం కష్టం. అందుకే అతడి ప్లేస్‌లో వరుణ్‌ను ఎంచుకొని ఇంగ్లండ్‌తో సిరీస్‌లో బీసీసీఐ ఆడిస్తోందని సమాచారం. ఒకరకంగా బుమ్రా మెగా టోర్నీకి దూరమని బోర్డు హింట్ ఇచ్చిందని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది.

# ఊపుమీదున్న టీమిండియా!

### •ఇంగ్లండ్‌తో సమరానికి సిద్ధం

### •నేడు నాగపూర్ వేదికగా తొలి వన్డే

ఐదు టీ20ల సిరీస్‌లో ఇంగ్లండ్‌ను మట్టికరిపించి ఊపుమీదున్న టీమిండియా అదే జట్టుతో వన్డే సమరానికి సిద్ధమైంది. గురువారం నుంచి భారత్, ఇంగ్లాండ్‌మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. నాగపూర్ వేదికగా తొలి వన్డే జరగనుంది. ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఇరుజట్లకు ఈ సిరీస్ మంచి ప్రాక్టీస్‌గా

ఉపయోగపడుతుందనే చెప్పవచ్చు. టీ20లతో పోలిస్తే వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు నుంచి టీమిండియాకు మరింత ప్రతిఘటన ఎదురయ్యే అవకాశముంది.

తాజాగా ప్రారంభంకానున్న వన్డే సిరీస్‌లోనూ గెలిచి ఆత్మవిశ్వాసంతో ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగాలని టీమ్ ఇండియా పట్టుదలతో ఉంది. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఫామ్ అందుకోవాలని మేనేజ్మెంట్‌తోపాటు అభిమానులు ఆశిస్తున్నారు. శుభ్మన్ గిల్, పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, జడేజా, సుందర్‌తో బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. అయితే, తుది జట్టులో చోటు ఎవరు దక్కించుకుంటారో చూడాలి. అక్షర్, జడేజా, సుందర్, కుల్దీప్ యాదవ్‌కు తోడుగా వరుణ్ చక్రవర్తి జట్టులో చేరడంతో స్పిన్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తోంది. పేసర్లు షమి, అర్షదీప్, హర్షిత్ రాణాలపై భారీ అంచనాలున్నాయి. ముఖ్యంగా 14 నెలల తర్వాత పునరాగమనం చేసిన షమి వన్డేల్లో ఎలా బౌలింగ్ చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్‌ను మరి తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. బట్లర్, సాల్ట్, డకెట్, జో రూట్, బ్రూక్, లివింగ్టన్ బ్యాటింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇంగ్లాండ్ పేసర్లు ఆర్చర్, మార్క్ వుడ్, అట్కిన్సన్లను భారత బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఎలాంటి పరిస్థితుల్లోనే వికెట్లు పడగొట్టగల సమర్థుడు. అయితే, భారత జట్టు సమష్టిగా రాణిస్తే ఇంగ్లాండ్‌ను ఓడించడం భారత్‌కు పెద్ద కష్టమేమీ కాదు.







హేజల్‌వుడ్



కమిన్స్

# ముగ్గురు మొనగాళ్లు ఔట్!

### •చాంపియన్స్ ట్రోఫీపై ఆస్ట్రేలియా ఆశలు ఆవిరి



మార్ష్

టీ20 వరల్డ్ కప్-2024 ట్రోఫీ పోయిన బాధలో ఉన్న ఆస్ట్రేలియా.. ఎలాగైనా చాంపియన్స్ ట్రోఫీ కప్‌ే జిక్కించుకోవాలని చూస్తోంది. భారత్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ లాంటి బడా జట్ల నుంచి పోటీ ఉన్నా ట్రోఫీని పట్టేయాలని పట్టుదలతో ఉంది. అయితే మెగా టోర్నీకి ముందు ఆ టీమ్‌కు ఏదీ కలసి రావడం లేదు. కప్పు సంగతి దేవుడెరుగు.. కనీసం పోటీలో ఉండటం కూడా కష్టంగానే కనిపిస్తోంది. దీనికి కారణం ప్రధాన ఆటగాళ్లు ఒకరి తర్వాత ఒకరు గాయాల బారిన పడటమే. కంగారూ సేనలోని ముగ్గురు సమరయోధులు గాయాల కారణంగా చాంపియన్స్ ట్రోఫీకి దూరమైనట్లు తెలుస్తోంది.

**కోచ్ ఏమన్నారంటే..**

చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆసీస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు సారథి ప్యాట్ కమిన్స్ మెగా టోర్నీ మొత్తానికి దూరమవ్వడం ఖాయంగా మారింది. చీలమండ గాయంతో బాధపడుతున్న కమిన్స్.. ఈ గాయం వల్ల ప్రస్తుత శ్రీలంక సిరీస్‌లో ఆడలేదు. గాయం నుంచి కోలుకోకపోయినా అతడిని చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లోకి ఎంపిక చేశారు. టోర్నీకి ఇంకా నెలన్నర సమయం ఉండటంతో అప్పటికల్లా కోలుకుంటాడని అందరూ భావించారు. కానీ గాయం మానలేదని.. చాంపియన్స్ ట్రోఫీలో అతడు ఆడటం అనుమానమేనని స్వయంగా ఆసీస్ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ చెప్పాడు.

**ఆశలు ఆవిరి!**

కమిన్స్ ఇంకా బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టలేదు కాబట్టి మెగా టోర్నీలో అతడు ఆడటం కష్టమేనని కోచ్ మెక్‌డొనాల్డ్ చెప్పాడు. తమ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరం ఉందన్నాడు. సీనియర్లు స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్‌లో ఒకరు సారథిగా టీమ్‌ను ముందుండి నడిపించడం ఖాయమన్నాడు. గాయాలతో బాధపడుతున్న హేజల్‌వుడ్, మిచెల్ మార్ష్ కూడా చాంపియన్స్ ట్రోఫీలో ఆడటం కష్టమేనని మెక్‌డొనాల్డ్ పేర్కొన్నాడు. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్స్ రియాక్ట్ అవుతున్నారు. కమిన్స్, హేజల్‌వుడ్, మార్ష్ దూరమైతే ఇంక ఆసీస్‌కు కప్పు కష్టమేనని కామెంట్స్ చేస్తున్నారు. ట్రోఫీ మీద ఆశలు వదులుకోండి అంటూ కంగారూ అభిమానులను ఆట పట్టిస్తున్నారు.




# బ్రేకప్.. పాఠాలు నేర్పింది!



విషయమేదైనా తన అభిప్రాయాలను సూటిగా చెప్పేస్తుంటారు నటి పార్వతీ తిరువోతు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన రిలేషన్షిప్ స్టేటస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను ఒక వ్యక్తిని ఇష్టపడ్డానని.. విపరీతమైన కోపం వల్లే ఆ బంధం ఎంతోకాలం కొనసాగలేదని ఆమె చెప్పారు. "గతంలో నేనొక వ్యక్తితో డేట్‌లో ఉన్నాను. అతడు ఎంతో మంచివాడు. అద్భుతమైన వ్యక్తి. అయితే నాకు విపరీతమైన కోపం ఉండేది. ఆకలికి తట్టుకోలేక కోప్పడిన సందర్భాలూ ఉన్నాయి. దానివల్ల మా బంధం ఎంతోకాలం కొనసాగలేదు. అలా, మేమిద్దరం విడిపోయాం. కొంతకాలానికి అనుకోకుండా అతడిని కలిశాను. క్షమాపణలు కూడా చెప్పా. అతడితో రిలేషన్, బ్రేకప్ నాకు ఎన్నో పాఠాలు నేర్పించింది. ఏదైనా బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాలనే విషయాన్ని తెలుసుకున్నా" అని ఆమె చెప్పారు. రిలేషన్‌నుంచి బయటకు వచ్చేసినప్పటికీ వారితో తాను సత్సంబంధాలు కలిగి ఉన్నానన్నారు. అనంతరం మూడేళ్ల నుంచి తాను సింగిల్‌గానే ఉన్నట్టు వివరించారు. చిత్ర పరిశ్రమకు చెందిన దర్శక నిర్మాతలు, నటులతో కాకుండా టెక్నిషియన్స్‌తో గతంలో రిలేషన్‌లో ఉన్నానని ఆమె చెప్పారు. అనంతరం తాను డేటింగ్ యాప్‌లో ఉన్నానని పార్వతీ తిరువోతు పేర్కొన్నారు. వీలు కుదిరినప్పుడు ఆ యాప్‌ను తాను చెక్ చేస్తుంటానని అన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుని ప్రేమలో పడితే అది ఎంతోకాలం కొనసాగుతుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. 'దూత' వెబ్ సిరీస్‌లో పార్వతీ తిరువోతు తెలుగువారికి చేరువైన విషయం తెలిసిందే. ఇటీవల ఆమె 'తంగలాన్'తో అలరించారు.



# నీల్ ప్రాజెక్టులో టోవినో

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర అనంతరం ఇపుడు వార్ -2 సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్న తారక్ బాలీవుడ్ ఎంట్రీపై అందరిలో మంచి ఆసక్తి కూడా నెలకొంది. ఇదిలాఉండగా తారక్ నుంచి రానున్న భారీ చిత్రాల్లో సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో చేయనున్న సినిమా కూడా ఒకటి. మరి దీనిపై కూడా అనేక అంచనాలు నెలకొనగా ఈ సినిమాపై ఇంట్రెస్టింగ్ టాక్ ఇపుడు వినిపిస్తుంది. దీనితో ఈ చిత్రంలో ప్రముఖ మళయాళ నటుడు టోవినో థామస్ కూడా కీలక పాత్ర చేయనున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. మరి టోవినో థామస్ మిన్నల్ మురళి అనే సూపర్ హీరో సినిమాతో అలాగే 2018 అనే సినిమాతో కూడా తెలుగు ఆడియెన్స్‌కి బాగా పరిచయమే. ఈ భారీ ప్రాజెక్ట్‌లో ఎలాంటి రోల్‌లో కనిపించనున్నాడో చూడాలి.

# కల నెరవేరింది!



బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ వ్యాపారరంగంలోకి అడుగుపెట్టారు. ఫుడ్ బిజినెస్ మొదలుపెడుతున్నానని తెలియజేస్తూ తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. 'ది మౌంటెన్ స్టోరీ' పేరుతో హిమాలయాల్లో కేఫ్ ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 14 నుంచి ఇది ప్రారంభం కానుంది. ఈమేరకు రెస్టారంట్ ఫొటోలను నెటిజన్లతో పంచుకున్నారు. సంప్రదాయ హిమాచల్ ఫుడ్‌ను మోడ్రన్ అభిరుచులకు అనుగుణంగా అందించడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటుచేశానని తెలిపారు. "నా చిన్ననాటి కల ఎట్టకేలకు ప్రాణం పోసుకుంది. హిమాలయాల ఒడిలో నాచిన్న కేఫ్ ది మౌంటెన్ స్టోరీ.. ఇదొక ప్రేమకథ" అని ఆమె పేర్కొన్నారు. ఫుడ్ బిజినెస్‌లో ఇప్పటికే పలువురు తారలు రాణిస్తున్నారు. శిల్పాశెట్టి, మలైకా అరోరా, మౌనీరాయ్, రకుల్ ప్రీత్ సింగ్ వంటి తారలకు రెస్టారంట్లు ఉన్నాయి.

వర్క్ లైఫ్ విషయానికి వస్తే.. కంగనారనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' ఇటీవల విడుదలైంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారం చేసుకొని ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని జనవరి 17న విడుదలైన చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ప్రస్తుతం ఆమె మాధవన్‌తో సినిమా చేస్తున్నారు. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది.

# సినిమా హిట్‌కు అదే ముఖ్యం



ఖుషీ కపూర్ నటించిన తాజా చిత్రం 'లవ్‌యాపా'. రేపు ప్రేక్షకుల ముందుకొస్తోంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గత చిత్రంనుంచి నేర్చుకున్న పాఠాలను ఖుషీ పంచుకున్నారు. "సినిమా హిట్ కావాలంటే దాన్ని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం ముఖ్యమని అర్థం చేసుకున్నా. మార్కెటింగ్‌పరంగా చూసుకుంటే ఈ చిత్రం యూత్‌ను ఎక్కువ ఆకర్షిస్తుంది. ఈ సినిమాకు ఎలాంటి మార్పులు అవసరం లేదు. యువత ఈ సినిమాను ఆదరిస్తారని నేను కచ్చితంగా నమ్ముతున్నాను. 16 ఏళ్ల లోపు వారికీ 'లవ్‌యాపా' నచ్చుతుంది. అయినా ప్రతి సినిమా అందరికీ నచ్చేలా తీయలేం కదా. తొలి సినిమా (ది ఆర్చీస్ చిత్రాన్ని ఉద్దేశిస్తూ) కంటే ఇప్పుడు చాలానే నేర్చుకున్నాను. కథల ఎంపికలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నా" అని చెప్పారు. ఈ చిత్రబృందంతో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని వెల్లడించారు.

సినిమా ఓటీటీలో కాకుండా థియేటర్లలో విడుదలవుతుందని.. అందుకు కాస్త ఒత్తిడి ఉందని ఖుషీకపూర్ అంగీకరించారు. "ట్రైలర్ విడుదల సమయంలో ట్రైలర్, కొన్ని పాటలను బిగ్ స్క్రీన్‌పై చూసినప్పుడు నిజంగా వణికిపోయాను. మొదటిసారి నన్ను అలా చూసుకొని ఆనందించా. బాక్సాఫీస్ నంబర్లకు సంబంధించిన అంశం కాబట్టి సహజంగా ఒత్తిడి ఉంటుంది. ఇక, థియేటర్ విడుదలను పరిగణనలోకి తీసుకునేటప్పుడు ఇతర ఎన్నో అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. కలెక్షన్లు రావడానికి నావంతు కృషి చేస్తాను" అని ఖుషీ తెలిపారు.

# రాబిన్‌హుడ్‌లో పవర్‌ఫుల్ విలన్

నితిన్, శ్రీలీల పెయిర్‌గా దర్శకుడు వెంకీ కుడుముల తెరకెక్కిస్తున్న అవైటెడ్ సినిమా "రాబిన్ హుడ్". ఈ సినిమా నిజానికి గత ఏడాదిలోనే రిలీజ్ కావాల్సి ఉంది కానీ మేకర్స్ షిఫ్ట్ చేశారు. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్‌గా సాలిడ్ అప్డేట్ వచ్చింది. ఈ చిత్రంలో "ఆదిపురుష్" సినిమాలో భజరంగ్ పాత్రలో కనిపించిన బాలీవుడ్ నటుడు దేవదత్త జి నాగ్ విలన్ రోల్ చేస్తున్నట్టుగా సాలిడ్ పోస్టర్‌ని మేకర్స్ బర్త్ డే గిఫ్ట్‌గా రిలీజ్ చేశారు. మరి ఈ సరికొత్త లుక్‌లో ఈ నటుడు మంచి డైనమిక్‌గా కనిపిస్తుండగా, అతను సామి అనే రోల్‌లో కనిపించనున్నట్టుగా మేకర్స్ ప్రకటించారు. రాబిన్‌హుడ్‌లో దేవదత్త ఎలా నటిస్తాడో చూడాలి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించిన సినిమా మార్చ్ 28న గ్రాండ్‌గా రిలీజ్‌కి తీసుకొస్తున్నారు.



# అసూయకు నేను దూరం

తన మాజీ భాగస్వామి కొత్త బంధంలోకి అడుగు పెట్టడంపై నటి సమంత మాట్లాడారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెకు రిలేషన్షిప్ నుంచి బయటకు వచ్చి జీవితంలో ముందుకు సాగడంపై ప్రశ్న ఎదురైంది. దీనిపై స్పందిస్తూ.. "దానినుంచి బయటకు వచ్చేందుకు ఎంతో శ్రమించాను" అని బదులిచ్చారు. అనంతరం విలేకరి.. "మాజీ భాగస్వామి కొత్త బంధంలోకి అడుగు పెట్టినందుకు మీరు ఏమైనా అసూయ పడుతున్నారా" అని ప్రశ్నించగా... "నా జీవితంలో అసూయకు తావులేదు. అసూయే అన్ని చెడులకు మూలమని భావిస్తా" అని సమాధానం చెప్పారు. అలాంటి వాటి గురించి తాను పెద్దగా ఆలోచించనన్నారు.

మాజీ భాగస్వామి గురించి సమంత మాట్లాడటం ఇదేమీ తొలిసారి కాదు.

సిటడెల్: హనీ బన్నీ ప్రమోషన్స్‌లోనూ ఆమె మాట్లాడారు. "అవసరం లేకపోయినా మీరు అత్యధిక మొత్తంలో దేనికోసం ఖర్చుపెట్టారు?" అని ప్రాజెక్ట్ కోస్టార్ వరుణ్ ధావన్ ప్రశ్నించగా "నా మాజీకిచ్చిన ఖరీదైన కానుకలు" అని బదులిచ్చారు సమంత. "ఎంత ధర ఉంటుంది?" అని అడగ్గా "కాస్త ఎక్కువే. ఇక కొనసాగిద్దాం" అంటూ ముగించారు. అయితే ఆ వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. అంతకుముందు కరణ్ జోహార్ షోలో మాట్లాడుతూ తను, మాజీ ఒకే గదిలోఉంటే దగ్గరలో కత్తులు ఉండకపోవడం మంచిదని అన్నారు. సమంత స్వీయ నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను కొన్ని నెలల క్రితం అనౌన్స్ చేశారు.